విశాలాంధ్ర కృష్ణా జిల్లా

చేనేత కార్మిక సంఘం రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయండి: హేమ సుందరరావు

విశాలాంధ్ర - గూడూరు: ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర 13వ మహాసభలు మంగళగిరిలో ఈనెల 20,21 తేదీల్లో జరుగుతాయని ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం అధ్యక్షులు కట్టా హేమ సుందర్ రావు తెలిపారు. రాష్ట్ర 13వ మహాసభలు కరపత్రాలను నాయకులు ఆవిష్కరించారు. చేనేత కార్మికులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని మహా సభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సీపీఐ పెడన నియోజకవర్గం కార్యదర్శి పేరిశెట్టి ఉమాకాంతం మాట్లాడుతూ చేనేత వస్త్రాలకు జీఎస్టీని రద్దు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు, చేనేత కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

10 నుంచి ఆడుదాం ఆంధ్ర పోటీలు

విశాలాంధ్ర-కూచిపూడి: ఈనెల 10వ తారీఖు నుంచి మొవ్వ శ్రీ మండల కనకయ్య జిల్లా పరిషత్ పాఠశాలలో నిర్వహించే మండల స్థాయి ఆడదాంఆంధ్ర క్రీడా పోటీలకు గ్రామస్థాయిలో విజేతలైన క్రీడాకారులను సమాయత్తంచేయాలని ఎండిఓ జి సుధాప్రవీణ్ సూచించారు. మొవ్వ ఎండిఓ కార్యాలయంలో శుక్రవారం పి.డీలు, సచివాలయ సిబ్బందితో దీనిపైసమావేశం నిర్వహించి పది నుంచి 23వ తారీకు వరకు జరిగే పోటీలను ఏ విధమైన వివాదాలు లేకుండా నిర్వహించాలని సూచించారు. 16 సచివాలయాలనుంచి వచ్చే కబడ్డీ, ఖోఖో, క్రికెట్, వాలీబాల్, బ్యాడ్మింటన్ తదితర అంశాలలో పోటీల విజేతలను 24 నుంచి 30వ తారీకు వరకు జరిగే పామర్రు నియోజకవర్గం స్థాయి పోటీలలో పాల్గొంటారని వివరించారు. నియోజకవర్గ స్థాయిలో కబడ్డీ, ఖోఖో, క్రికెట్, వాలీబాల్ మొదటి మూడు స్థానాల్లోని విజేతలకు 35వేలు, 15 వేలు, 5వేల రూపాయలు, బ్యాడ్మింటన్ మొదటి మూడు స్థానాలవిజేతలకు వరుసగా20 వేలు, 10 వేలు, 5 వేల రూపాయలు నగదు బహుమతులు ఉంటాయని వీటిని దృష్టిలో పెట్టుకొని పోటీలు పటిష్టంగా నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పీడీలు ఏ రామారావు, ఎం మనోహరి, కేకే ఎం చందు, బి నాగ శివ, పి బసవయ్య, పీఈటి వర్మ పాల్గొన్నారు

కోసూరులో 312 మందికి వైద్య పరీక్షలు.

విశాలాంధ్ర-కూచిపూడి: మొవ్వ మండలం కోసూరు జిల్లా పరిషత్ హైస్కూల్లో శుక్రవారం నిర్వహించిన రెండవ విడతగా నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో 312 మంది రోగులకు పరీక్షలు నిర్వహించి వివిధ రకాల మందులు పంపిణీ చేశారు. ఈ వైద్య శిబిరాన్ని మొవ్వ పి.హెచ్.సి .వైద్యాధికారిణి డాక్టర్ సిహెచ్ రాజేశ్వరి ప్రారంభించారు. ఈ శిబిరంలో ఆమెతోపాటు వైద్య నిపుణులు డాక్టర్ తేజస్విని (విజయవాడ), డాక్టర్ మహేష్ (104 వైద్యాధికారి), ఆప్తాలజిస్ట్ నిజాముద్దీన్ వైద్య సేవలు అందించారు. కోసూరు, తురకపాలెం, శివారు గ్రామాల నుంచి హాజరైన రోగులకు పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ పెనుమూడి రమేష్, కృష్ణాజిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యులు గోగినేని పెరుమాళ్ళు, ఎంపీటీసీ భర్త డొక్కు కృష్ణ, గ్రేడ్ వన్ కార్యదర్శి ఎం.ఎస్.ఎస్. మూర్తి తదితరులు పర్యవేక్షించగా సిహెచ్ఓ డి శంకరరావు, పీహెచ్ఎన్ డి శ్రీలక్ష్మి, హెల్త్ సూపర్వైజర్లు విజయ కుమారి, విజయ కుమార్, కూచిపూడి రోటరీ క్లబ్ అధ్యక్షుడైన ఆరోగ్య కార్యకర్త కె రామాంజనేయులు,పీహెచ్సీ పరిధిలోని సచివాలయాల ఏఎన్ఎంలు సి హెచ్ ఓలు, ఆశా వర్కర్స్, 104 డీఈవో కైలా కోమలి, సచివాలయ సిబ్బంది వాలంటీర్లుసహకరించారు.

అంగన్వాడీలవి గొంతెమ్మ కోర్కెలు కాదు

విశాలాంధ్ర-కూచిపూడి: గత 25 రోజులుగా తమ డిమాండ్ల అమలుపై సమ్మె, నిరాహార దీక్ష చేస్తున్న అంగన్వాడీ సిబ్బంది కోర్కెలు న్యాయమైనవే గాని గొంతెమ్మ కోర్కెలు కాదని సిఐటియు నేతలు స్పష్టీకరించారు. మొవ్వ సిడిపిఓ కార్యాలయం వద్ద నిర్వహిస్తున్న అంగన్వాడీ సిబ్బంది దీక్ష శిబిరానికి శుక్రవారం మద్దతు ప్రకటించిన సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు మహమ్మద్ కరీముల్లా మాట్లాడుతూ వీరి కోరికలు సఫలీకృతానికి స్పందించకపోగా ప్రత్యామ్నాయ ఏర్పాట్లతో సమ్మెను అణగతొక్కాలని చూస్తున్న ప్రభుత్వ వైఖరిపై ఆందోళన వ్యక్తం చేశారు. దశాబ్దాల కాలంగా చేస్తున్న వీరు సేవలను విస్మరించటం సబబా..? అని ప్రశ్నించారు. శుక్రవారం(5వ తారీకు) నుంచి విధులకు హాజరు కాకపోతే శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని ప్రభుత్వం జిల్లా అధికారుల ద్వారాచేసిన హెచ్చరికలను లెక్కచేయకుండా సమ్మె చేస్తూ రిలే నిరాహార దీక్షలకు హాజరైన సిబ్బందిని అభినందించారు. ఈ శిబిరంలో మొవ్వ, ఘంటసాల, చల్లపల్లి మండలాలలోని సిబ్బంది హాజరైనారు.

క్రీడాకారులకు టీ షర్టులు అందజేత

విశాలాంధ్ర- కంచికచర్ల: నందిగామ పట్టణంలోని వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పెండ్యాల వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఎన్ ఎఫ్ సి ఫ్రూట్స్ అధినేత నిస్సార్ వితరణతో అందజేసిన టీ షర్టులను కబడ్డీ క్రీడాకారులకు శాసనమండలి సభ్యులు డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ శుక్రవారం పంపిణీ చేశారు.అనంతరం నిస్సార్ భాయ్ ను అభినందించిన ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీలకు బీఎస్పీ మద్దతు

విశాలాంధ్ర-పెదపారుపూడి: రాష్ట్రవ్యాప్తంగా అంగనవాడి కార్యకర్తలు, వర్కర్లు, గత 25 రోజులుగా నియోజకవర్గ కేంద్రమైన పామర్రు సెంటర్లో చేస్తున్న నిరసన సమ్మెలో భాగంగా శుక్రవారం ధర్నాచేశారు. అనంతరం ఎన్టీఆర్ సర్కిల్ లో మానవహారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బహుజన సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు పెగ్గం ప్రసాద్ రావు, ఆ పార్టీ పామర్రు నియోజకవర్గ ఇన్చార్జి రాయవరపు బాబు రాజేంద్రప్రసాద్, ఆ పార్టీ జిల్లా ట్రెజరర్ గోపి నాయక్, తదితరులు పాల్గొని తమ మద్దతు తెలిపినట్లు పామర్రు నియోజకవర్గ అంగనవాడి కార్యకర్తల యూనియన్ అధ్యక్షురాలు కొడాలి ఉమారాణి తెలిపారు. ఈ సందర్భంగా ఉమారాణి మాట్లాడుతూ తమ సమస్యలు ప్రభుత్వం పరిష్కరించే వరకు మా నిరసనలు ఆగవని అన్నారు.

భగ్గుమన్న వైసీపీ వర్గపోరు...!

విశాలాంధ్ర - పెనుగంచిప్రోలు : మండలంలోని అనిగండ్లపాడులో వైసీపీ వర్గపోరుతో గ్రామంలో ఉద్రిక్తత పరిస్థితి ఏర్పడింది. శుక్రవారం సీఐ జానకి రామ్ సమక్షంలోనే అనుమానిత వ్యక్తిపై గ్రామస్థులు దాడి చేశారు. సర్పంచ్ జ్యోతికి చెందిన లారీకి గుర్తుతెలియని వ్యక్తులు నిప్పు పెట్టిన ఘటనపై స్థానికుల ఆందోళనకు దిగారు. పోలీసులు అక్కడి చేరుకుని విచారణ చేపట్టారు. అనుమానంతో వైసీపీ యువ నాయకులు బోశెట్టి త్రినాథ్ అనే వ్యక్తిని అదుపులోకి తీసుకున్న పోలీసులు అతడిని కారులో ఎక్కించుకొని వెళ్తుండగా గ్రామస్తులు అడ్డగించారు. పోలీసులు వినియోగించిన ఆ ప్రైవేటు కారును ధ్వంసం చేసి.. సీఐ,జానకిరామ్,ఎస్సై దుర్గా ప్రసాద్ సమక్షంలోనే త్రినాథ్‌పై స్థానికులు దాడి చేశారు. గ్రామానికి చెందిన బోశెట్టి త్రినాథ్, మారిశెట్టి నరసింహారావు, గరిడి నాగరాజు ఈ ఇద్దరుతో కలిసి తన లారీని దగ్ధం చేశారని సర్పంచ్ జ్యోతి దంపతులు ఆరోపిస్తున్నారు. గత కొంతకాలంగా ఆ ముగ్గురు వ్యక్తులు గ్రామంలో అలజడి సృష్టిస్తూ దొంగతనాలకు పాల్పడుతున్నారని సర్పంచ్ జ్యోతి అంటున్నారు. గతంలో తమకు చెందిన వరి కోత యంత్రాన్ని కూడా ధ్వంసం చేశారని.. ఆ విషయంపై పోలీసులు ఫిర్యాదులు చేసినా పట్టించుకోలేదని ఆరోపించారు. ఇప్పటికైనా పోలీసు యంత్రాంగం కఠిన చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేస్తున్నారు. విషయం తెలుసుకున్న డీఎస్పీ జనార్ధన్ నాయుడు సంఘటనా స్థలానికి చేరుకొని బాధితులతో చర్చించి నిందితుడ్ని పెనుగంచిప్రోలు పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అయితే గత కొంత కాలంగా గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు హల్చల్ చేస్తూ భయాందోళనలకు గురి చేస్తున్నారని, గతంలోను సర్పంచ్ వాహనంలోని డీజిల్ ట్యాంక్‌లో పంచదార పోసి వాహనాన్ని ధ్వంసం చేశారని తిరిగి మరలా శుక్రవారం తెల్లవారు జామున సర్పంచ్‌కు సంబంధించిన లారీకి నిప్పు అంటించడంతో లారీ పూర్తిగా కాలిపోయింది. లారీలో వున్న వరికోత మిషన్ సైతం నిప్పు అంటుకుందని న్యాయం చేయాలని సర్పంచ్ జ్యోతి స్థానిక ఎమ్మెల్యే సామినేని ఉదయభాను కోరుతున్నారు. గ్రామంలో ఎటువంటి అలర్లు జరుగ కుండా పెద్ద ఎత్తున పోలీసులుతో బందోబస్త్ నిర్వహించి 144 సెక్షన్ విధించారు.

సీఐ సమక్షంలోనే వైసీపీ యువ నాయకుని పై దాడి

ప్రభుత్వం స్పందించేవరకు ఆందోళన విరమించం

విశాలాంధ్ర - బంటుమిల్లి : అంగన్‌వాడీల ఆందోళన కార్యక్రమాలతో శుక్రవారం 25 రోజు సమ్మె కొనసాగుతోంది. బంటుమిల్లి బస్ స్టాండ్ సెంటరులో వాహనదారులకు పువ్వులిస్తు నిరసన తెలుపుతున్న అంగన్‌వాడీ కార్యకర్తలు, హెల్పర్లు పెద్దఎత్తున ఆందోళనకు దిగారు.ప్రభుత్వం స్పందించే వరకు ఆందోళన విరమించబోమని హెచ్చరించారు.వేతనాల పెంపు, గ్రాట్యుటీ, పింఛను అమలు తదితర డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని కోరారు. తెలంగాణ కంటే అదనంగా జీతం ఇస్తామన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీని సీఎం జగన్‌మోహన్ రెడ్డి పట్టించుకోవట్లేదు అని ఆవేదన వ్యక్తంచేశారు . కనీస వేతనం 26వేలు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాం. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని కోరుతున్నాం. సమస్యలు పరిష్కరించేవరకు సమ్మె చేస్తాం" అని అంగన్‌వాడీ కార్యకర్తలు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో పెడన ,బంటుమిల్లి ,కృత్తివెన్ను మండలాల్లోని అంగన్వాడి కార్యకర్తలు ,హెల్పర్లు పాల్గొన్నారు.

కొనసాగుతున్న మున్సిపల్ వర్కర్ల సమ్మె

విశాలాంధ్ర - జగ్గయ్యపేట: పట్టణంలోని మున్సిపల్ వర్కర్ల సమస్యల పరిష్కారం కోసం పాత మున్సిపల్ కార్యాలయం వద్ద చేపట్టిన సమ్మె శుక్రవారం 11వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా ఏఐటీయూసీ, సిఐటియు కార్మిక సంఘాల ఆధ్వర్యంలో సమస్యలు పరిష్కరించాలని కోరుతూ పట్టణంలో ప్రదర్శన చేశారు. ఈ సందర్భంగా కార్మికులు తమ సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. మున్సిపల్ కార్మికుల వేతనాన్ని 26000 వరకు పెంచాలని, మున్సిపల్ కార్మికులను పర్మనెంట్ చేయాలని, మున్సిపల్ కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని కోరారు. ఈ సమ్మెకు జగ్గయ్యపేట బిల్డింగ్ వర్కర్స్ యూనియన్, కార్పెంటర్స్ వర్కర్స్ యూనియన్, చిల్లకల్లు బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమం లో సీపీఐ జగ్గయ్యపేట నియోజకవర్గ కార్యదర్శి అంబోజి శివాజీ, ఎఐటియుసి జగ్గయ్యపేట నియోజకవర్గ కార్యదర్శి పోతుపాక వెంకటేశ్వర్లు,సీపీఐ నాయకులు భోగ్యం నాగులు,బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు నీలకంఠం శివ ప్రసాద్, వీర్ల శ్రీను, జోజి,ఐత్తుల వెంకటేశ్వర్లు, నాగేశ్వరావు, చింతల శ్రీను, మున్సిపల్ వర్కర్స్ ఎలకమ్మ, మార్తమ్మ, సమాధానం, వి భాస్కర్, వి వెంకట్ నారాయణ, ప్రసాద్, వాసు, తిరుపతమ్మ తదితర కార్మికులు పాల్గొన్నారు.

అసత్య ప్రచారాలను ప్రోత్సహిస్తే కఠిన చర్యలు

విశాలాంధ్ర-బంటుమిల్లి : సెల్ ఫోనుల్లో అసత్య ప్రచారాలను ప్రోత్సహిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ పైడిబాబు హెచ్చరించారు. సార్వత్రిక ఎన్నికలు-2024 ముందస్తు చర్యలో భాగంగా ఎవరైనా కానీ సోషల్ మీడియాలలో శాంతి భద్రతలకు విఘాతం కలిగించే ఏదైనా విషయం పోస్ట్ చేయాలనుకున్న, లేక ఏదైనా పోస్ట్ ఫార్వార్డ్ చేయాలనుకున్న సదరు విషయం సరి అయినది లేక కానిది అనే విషయం కచ్చితంగా తెలుసుకుని, అధికారుల దృష్టికి తీసుకువెళ్లి సదరు విషయం కన్ఫర్మేషన్ చేసుకున్నా తర్వాత మాత్రమే షేర్ చేయలన్నారు. ఒకవేళ ఎవరైనా కానీ తప్పుడు పోస్ట్ లు పోస్ట్ చేసిన, లేక ఫార్వార్డ్ చేసి మండలంలో శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే వారిపైన మరియు సంబందిత గ్రూప్ అడ్మిన్ పైన చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ పైడిబాబు హెచ్చరించారు.

ముదిరాజుల సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర-ఇబ్రహీంపట్నం: రాష్ట్రంలో అధికారానికి వచ్చిన ఏ ప్రభుత్వాలు కూడా ముదిరాజుల సమస్యలను పట్టించుకోవడంలేదని ఇప్పటికైనా పరిష్కార దిశగా ఆలోచించాలని ఆంధ్రప్రదేశ్ ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షులు దుప్పల శివాజీ ముదిరాజ్ డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా ముదిరాజుల చైతన్యం కోసం ముదిరాజుల చైతన్య యాత్ర గుంటూరు జిల్లాలో ముగించుకొని ఎన్టీఆర్ జిల్లాలో జికొండూరు మండలం కట్టుబడిపాలెం గ్రామంలో శుక్రవారం సాయంత్రం ఎన్టీఆర్ జిల్లా ముదిరాజ్ మహాసభ అధ్యక్షులు దుప్పల శివాజీ ఆధ్వర్యంలో ముదిరాజుల చైతన్య సభ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ జనాభా ప్రకారం మా ముదిరాజులకు కేటాయించవలసిన రెండు ఎమ్మెల్యే, రెండు ఎమ్మెల్సీ స్థానాలను కేటాయించే విధంగా రాజకీయ పార్టీలు పునరాలోచించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు సిరిబోయిన శివాజీ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వల్లిబోయిన రాజు, ఆంధ్రప్రదేశ్ యూత్ అధ్యక్షుడు కోలా ఏడుకొండలు, జిల్లా ఉపాధ్యక్షులు తోకల రవిముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

జల్ జీవన్ మిషన్ అభివృద్ధి పనులకు శంకుస్థాపన

విశాలాంధ్ర-గుడ్లవల్లేరు: మండల కేంద్రమైన గుడ్లవల్లేరు జగనన్న హౌసింగ్ కాలనీలో జల్ జీవన్ మిషన్ నిధులు కోటి అరవై నాలుగు లక్షలతో చేయనున్న రక్షిత మంచినీటి సరఫరా పథకం, పైప్ లైన్ ద్వారా ఇంటింటికీ కుళాయి ఏర్పాటు చేయుటకు నిర్మాణ పనులను ఎమ్మెల్యే కొడాలి నాని శుక్రవారం ప్రారంభించారు. అనంతరం జడ్పీ చైర్మన్ ఉప్పాల హారిక, ప్రజా ప్రతినిధులతో కలిసి పూజా కార్యక్రమాలు నిర్వహించిన ఎమ్మెల్యే నాని శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ స్వర్గీయ వైయస్సార్ హయంలో సేకరించిన ముప్పై ఎకరాల భూముల్లో తొమ్మిది వందల నలభై మంది లబ్ధిదారులకు ప్లాట్లు ఇచ్చామన్నారు. ప్రజల అవసరాలను సీఎం జగన్ దృష్టికి తీసుకెళ్లగా ఆయన సహకారంతో నాలుగు ఎకరాలు సేకరించి మరో నూట అరవై మంది లబ్ధిదారులకు ప్లాట్లు ఇచ్చామన్నారు. ఇప్పటికే అయిదు వందల యాభై మందికి పైగా లబ్ధిదారులు తమ ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేసుకున్నారన్నారు. త్రాగునీటి వసతితో పాటుగా కాలనీలో ప్రజల జీవనానికి ఇబ్బంది లేకుండా అవసరమైన మౌలిక వసతులు ఏర్పాటు చేస్తున్నామని, రోడ్ల అభివృద్ధికి పదిహేను లక్షల నిధులు ఇప్పటికే మంజూరు చేశామన్నారు. శంకుస్థాపన కార్యక్రమంలో ఎంపీపీ సురేష్, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు దుక్కిపాటి శశిభూషణ్, పాలేటి చంటి, ఉప్పాల రాము, గుడ్లవల్లేరు మండల వైసీపీ బూత్ కమిటీల ఇన్చార్జ్ కోటప్రోలు నాగు, మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ పెన్నేరు ప్రభాకర్, దుగ్గిరాల శేషుబాబు,సోషల్ మీడియా కన్వీనర్ గుదే రవి,అల్లూరి ఆంజనేయులు,చెబత్తిన నాని,మేకల అనిల్, స్థానిక కాలనీ నివాసితులు, అధికారులు, ప్రజా ప్రతినిధులు, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

అవ్వాన్ మల్టీస్పెషాలిటీ క్లినిక్ ప్రారంభం

విశాలాంధ్ర-గన్నవరం: పట్టణంలో యాక్సెస్ బ్యాంక్ ఎదురుగా మెయిన్ రోడ్డులో అవ్వాన్ మల్టిస్పెషలిటీ క్లినిక్‌ను డా။ఝాన్సీ లక్ష్మీ డా။వెంకటేష్ ప్రారంభించారు. దగ్గు, జలుబు, జ్వరం ఆస్తమా, టి బి అన్నిరకాల వ్యాధులకు వైద్యం అందిస్తారని ఝాన్సీ లక్ష్మీ తెలిపారు. డాక్టర్ వెంకటేష్ కిడ్నీ వ్యాధులకు స్పెషలిస్ట్ అని ఆమె తెలిపారు.

రైల్వే గేటు మూతతో రైతులు ఇబ్బందులు

విశాలాంధ్ర-గన్నవరం: బాపులపాడు మండలంలో విజయవాడ విశాఖ రైల్వే మార్గం463 కిలోమీటర్331లెవెల్ క్రాసింగ్ వద్ద ఉన్న రైల్వే గేటు మూసివేయటంపై రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని రాష్ట్ర రైతు సంఘం సమన్వయ కమిటీ చైర్మెన్ ఆళ్ల గోపాలకృష్ణయ్య అన్నారు. ఈ సంబర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం చేరకు సీజన్ ముమ్మరం కావటంతో విరవల్లి ,రంగన్నగూడెం,సింగన్నగూడెంకు చెందిన వందలాది ఎకరాల్లో చెరకు పంట ఎస్ ఎస్ పాలెం దగ్గర గలా లోడింగ్ పాయింటు చేరిచేందుకు ఆఈల్ ఫామ్ పంటను అంపాపురం 10 కిలో మీటర్ల తిరిగివెల్లసివసుందని రైతులు ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారని ఆరోపించారు. గేటును మరమ్మతులు పేరుతో సరిగా 2 నెలల క్రితం నాలుగు రోజులు మూసివేశారు. వెంటనే రైల్వే గేటు పునరుద్దరించాలలని లేని పక్షములో రైతు లు ఆందోళన చేస్తాని హెచ్చరించారు.

జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ బాధ్యతలు

విశాలాంధ్ర బ్యూరో-మచిలీపట్నం: కృష్ణా జిల్లా జాయింట్ కలెక్టర్ గా గీతాంజలి శర్మ తన కార్యాలయంలో పదవీ బాధ్యతలు స్వీకరించారు. శుక్రవారం మాజీ జాయింట్ కలెక్టర్ అపరాజిత సింగ్ నుండి బాధ్యతలు తీసుకున్న అనంతరం ఆమె మాట్లాడుతూ తనకు ఆంధ్రప్రదేశ్లో పనిచేసిన అనుభవం ఉందని, ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలు, సంక్షేమ పథకాలు ప్రజలకు అందే విధంగా కృషి చేస్తానని, కృష్ణాజిల్లా ప్రగతి పదంలో రాష్ట్రంలోనే ముందుండే విధంగా తన వంతు కృషి చేస్తానన్నారు. ప్రత్యేక గుర్తింపు పొందిన కృష్ణాజిల్లాను క్షేత్రస్థాయిలో పర్యటించి త్వరలో విధి విధానాలను ప్రకటిస్తానని తెలిపారు. అనంతరం కృష్ణా జిల్లా కలెక్టర్ పి రాజాబాబును మర్యాదపూర్వకంగా కలెక్టర్ కార్యాలయమునందు కలిశారు. కలెక్టర్, జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మకు అభినందనలు తెలియజేశారు.

7న పూర్వవిద్యార్థుల సమ్మేళనం

విశాలాంధ్ర-గన్నవరం: ఈ నెల 7వ తేదీ ఆదివారం వి కే ఆర్ కళాశాల పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఎయిర్పోర్ట్ ఎదురుగా గల వి కే ఆర్ కళాశాల నందు ఉదయం 10 గంటల నుంచి జరుగును. కావున వి కే ఆర్ కళాశాల పూర్వ విద్యార్థిని విద్యార్థులు అందరూ రావలసిందిగా పూర్వ విద్యార్థుల సంఘం నాయకులు కోరుతున్నారు.

బుసకనూ బొక్కేస్తున్నారు..

విశాలాంధ్ర బ్యూరో-మచిలీపట్నం: ఇసుక నుంచి తైలం తీయడం అనేది సాధ్యమైన పనేనా? అనే కదా మీ సందేహం. అవును ఇది అక్షర సత్యం. ఇంత కష్టమైన పని చేయగలిగే సామర్థ్యం ఒక్క వైసిపి నాయకులకే సాధ్యం. ప్రకృతి వైపరీత్యాలు సంభవించి ప్రజలు నష్టపోతారు అనే భయం వీరికి లేదు. ఎవరు ఎలా పోతే మనకెందుకు సంపాదనే ముఖ్యం. మచిలీపట్టణం బీచ్ నుండి వందల టిప్పర్ల బుసక తరలిపోతుంది. రాజకీయ ఒత్తిళ్లకు లొంగి ఉన్నతాధికారులు చర్యలు చేపట్టకుండా మిన్నకుండిపోతున్నారు. అధికారుల మౌనం ప్రజల మనుగడకు పెద్ద ప్రమాదకరంగా మారింది. ఇప్పటికే 15సంవత్సరాల క్రితం సంభవించిన సునామి వలన బీచ్‌లో ఎత్తు పల్లాలు ఏర్పడి వందల మంది సందర్శకులు ప్రాణాలు కోల్పోయారు. కొంతకాలం బీచ్‌కు సందర్శకులు వెళ్ళకుండా మూసివేసి ప్రజల ఆగ్రహానికి గురయ్యారు. ఈ ఐదు సంవత్సరాలలో మచిలీపట్టణం బీచ్ నుండి లక్షల మెట్రిక్ టన్నుల బుసక తరలిపోయింది. రానున్న రోజుల్లో మచిలీపట్టణం తీరప్రాంత ప్రజలకు ముప్పు వాటిల్లే ప్రమాదం పొంచి ఉంది. నాయకులు మాత్రం ఇసుక నుండి కూడా తైలం తీయవచ్చు అన్నట్లుగా పనికిరాని బుసక నుండి కోట్ల రూపాయలు సొమ్ము చేసుకుని పర్యావరణానికి హాని కలిగిస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు రాజకీయ ఒత్తిళ్లకు లొంగకుండా చర్యలు చేపట్టి ప్రజల శ్రేయస్సు కొరకు పనిచేయాలని స్థానికులు కోరుకుంటున్నారు.

గ్రామీణ ప్రాంతాలకు మెరుగైన వైద్య సేవలు

విశాలాంధ్ర- కంచికచర్ల: మండలం లోని పెండ్యాల గ్రామ మండల పరిషత్ పాఠశాలలో ఏర్పాటుచేసిన జగనన్న ఆరోగ్య సురక్ష ఫేజ్ -2 క్యాంప్ ను శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు శుక్రవారం సందర్శించి, వైద్యులతో మాట్లాడి అందిస్తున్న వైద్య సేవలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రిగా వైయస్ జగన్ మోహన్ రెడ్డి బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి రాష్ట్ర ప్రజలందరి ఆరోగ్యం బాగుండాలన్న లక్ష్యంతో వైద్య రంగంలో విప్లవాత్మక మార్పులు తెస్తున్నారన్నారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా సీఎం వైఎస్ జగన్ చర్యలు తీసు కుంటున్నారని తెలిపారు. విద్యా, వైద్య రంగాలకు సంబంధించి ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ప్రత్యేక శ్రద్ధ కనబరచడటమే కాకుండా ఏటా వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నారని. పెరిగిన జనాభా, వైద్య అవసరాలను దృష్టిలో ఉంచుకొని ప్రతి గ్రామంలో వైయస్సార్ హెల్త్ సెంటర్లను నిర్మించి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి తీసుకు రావాలన్నదే లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, వైద్య ఆరోగ్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు ..

పంట నమోదు సత్వరం నిర్వహించాలి

విశాలాంధ్ర-కూచిపూడి: 2023౩24 సంవత్సరంలో రబీ సీజన్లో సాగుచేసిన పంటల వివరాలను పూర్తి వివరాలతో నమోదు చేయాలని సబ్ డివిజన్ వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు ఎస్ శ్యామల ఆదేశించారు. మొవ్వ మండలంపెదపూడిగ్రామ పంచాయతీ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన సచివాలయ వ్యవసాయ సలహా మండలి సమావేశంలో ఆమె పాల్గొని పలు సూచనలు ఇచ్చారు. సచివాలయ పరిధిలోని విస్తీర్ణంలో అధిక శాతం మొక్కజొన్నతోపాటు ఎల్బీజీ 752 రకం మినుము, తీగ మినుము సాగు చేసినట్లు వివరాలు సేకరించారు. ఏ రైతు ఏమాత్రం విస్తీర్ణంలో సాగుచేసిన పంటల వివరాల సేకరణలో అలసత్వం వహించవద్దని ఆమె సూచించారు. ఖరీఫ్ సీజన్లో కొన్ని సచివాలయాలలో సాగైన వరిపైరు రకాలు ఒకదానికొకటి నమోదు చేయడంతో ధాన్యాన్ని అమ్ముకునే సమయంలో రైతులు తీవ్ర ఇబ్బందులు పాలైనారని ఆ సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని ఆమె సూచించారు. అలాగే ఈ కేవైసీ కూడా రైతుల నుంచి తీసుకోవాలని పేర్కొన్నారు. సలహా మండల అధ్యక్షులు తాతా రాంబాబు అధ్యక్షతనజరిగిన సమావేశంలో సభ్యులు కోరుకొండ వెంకటేశ్వరరావు, పులి రాజబాబు, రైతులు పాల్గొన్నారు

ప్రణాళికా బద్ధత విద్యే భవిష్యత్‌కు మూలం

విశాలాంధ్ర -పమిడిముక్కల: తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రణాళికా బద్ధతగా చదివిస్తే ఉన్నత స్థాయికి చేరుకుంటారని ఎన్.అర్.ఐ.మొవ్వ పూర్ణ చంద్రరావు అన్నారు.తన మాతృభూమి (పెనుమత్స గ్రామం)సేవలో భాగంగా స్థానిక పాఠశాలలోని ప్రతి తరగతి లో ప్రతిభ కనపరచిన విద్యార్థులకు నగదు బహుమతి, వంద భోజనం పళ్ళాలు విద్యా సామాగ్రి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యా విషయంలో ప్రతిభ కనపరచిన వారికి మా కుటుంబ సభ్యులు ఎప్పుడూ సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు.ఈ సందర్భంగా ప్రధానో పాధ్యాయులు యం.శ్రీధర్ దాతని అభినందించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దండమూడి అచ్చమాంబ మొవ్వ రామ చంద్రరావు (రాము) స్వరూప,డా,,సుజన, సాగర్ డా,, సునీల్, డా,,మధులిఖ డా,, సుబ్బారావు,రుద్రమ్మ నిర్మల ఉపాధ్యాయులు ఎన్.బాజి, నాగరాజు రాజశేఖర్,కార్యకర్త పాగోలు కుమార్ పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికుల విన్నూత నిరసన

విశాలాంధ్ర - గుడివాడ : ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ మున్సిపల్ వర్కర్స్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో కార్మికులు చేస్తున్న నిరసన ధర్నా శుక్రవారం 11వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మున్సిపల్ కార్మికులు పొర్లి దండాలు పెడుతూ వినూత్నంగా నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ వర్కర్స్ వెల్ఫేర్ సొసైటీ జిల్లా అధ్యక్షుడు ధనాల సత్యనారాయణ మాట్లాడుతూ కార్మికులు పలుమార్లు ప్రభుత్వానికి వినతి పత్రాలు అందించిన ప్రభుత్వం స్పందించకపోవడం దారుణమన్నారు. ప్రభుత్వం చర్చల పేరుతో కాలయాపన చేస్తూ కార్మికులకు అన్యాయం చేస్తుందని, తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించకపోతే 8వ తేదీ జిల్లా కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చారించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మికులు జి.నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

కొడాలి నాని బీసీలకు ఎన్ని పదవులు ఇచ్చారో చెప్పాలి

విశాలాంధ్ర - గుడివాడ : జయహో బీసీ సమావేశంపై కొడాలి నాని వ్యాఖ్యలను టిడిపి బీసీ సంఘాల నాయకులు తిప్పి కొట్టారు. శుక్రవారం స్థానిక బైపాస్‌రోడ్డులోని టిడిపి కార్యాలయంలో టిడిపి బిసి నాయకులు వసంతవాడ దుర్గారావు, యార్లగడ్డ సుధారాణి మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో బీసీలను చంపేస్తే కనీసం కేసులు పెట్టలేదన్నారు. కొడాలి నాని ఎంతమంది బీసీలకి పదవులు ఇచ్చారో చెప్పాలని డిమాండ్ చేశారు. నానికి బీసీల పేరేఎత్తే అర్హత లేదన్నారు. 20 ఏళ్లుగా నాని చుట్టూ ఉన్న ఆయన సామాజిక వర్గానికి చెందిన 10 మంది తప్ప ఎవరూ బాగుపడలేదన్నారు. ఐదేళ్లుగా వైసీపీ అధికారంలో ఉంటే ఎంత మంది బీసీలకు పదవులు ఇచ్చారో చెప్పాలన్నారు. టిడిపి హయంలో బీసీల కోసం ప్రవేశపెట్టిన అనేక పథకాలను జగన్‌రెడ్డి ఎత్తేశాడన్నారు. ఈ కార్యక్రమంలో సింగవరపు ప్రభాకర్, కోడూరు ప్రభు, పొలగాని కృష్ణయ్య, రెడ్డి అప్పారావు, సింగాల రాధాకృష్ణ, రామిదేని వేణుబాబు, రెడ్డిషణ్ముఖం, సూరిబాబు, వంగపండు ఆదినారాయణ, మజ్జాడ నాగరాజు, తదితరులు, పాల్గొన్నారు.

ఎండకుదురు ప్రజల దాహార్తి తీర్చండి: సర్పంచ్

విశాలాంధ్ర - ఘంటసాల: ఎండకుదురు ప్రజల దాహార్తిని తీర్చి ఆదుకోవాలని సర్పంచ్ ముళ్ళపూడి పట్టాభి రామారావు, ఎంపీటీసీ సిద్దినేని కుమార్ రాజా అధికారులను అభ్యర్థించారు. సర్పంచ్ మాట్లాడుతూ ఊరికి మాత్రం మంచినీటి చెరువు ఉంది కానీ, ఏమాత్రం ఉపయోగకరంగా లేదని ఆవేదన చెందారు. ఈ చెరువుకి పైప్లైన్ కూడా వేసి సుమారు 40 సంవత్సరాలు అవుతుందని అవి నిరుపయోగంగా ఉన్నాయని అన్నారు. మంచి నీళ్లు తెచ్చుకోవాలంటే కనీసం మహిళలు రెండు కిలో మీటర్ల మేర నడిచి వెళ్లి తెచ్చుకోవాలని మా గోడు పట్టించుకుని నాధుడే లేకపోయాడని ఆవేదన చెందారు. చెరువు బాగా మెరక తేలడంతో నీళ్లు కేవలం రెండడుగుల లోపు మాత్రమే ఉండటం గమనార్హం అన్నారు. వెంటనే అధికారులు స్పందించి వేసవిలో పూడిక తీయించి ఎండకుదురు, జిలకలగండి గ్రామాలకు మంచినీరు ఫిల్టర్ చేసి గ్రామాలకు వెళ్లేలా పైప్ లైన్లు నూతనంగా నిర్మించాలని కోరారు. ఈ మేరకు ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి వచ్చిన స్థానిక ఎంపీడీవో టి. అనూహ్యకు మంచినీటి సమస్యను సర్పంచ్ ముళ్ళపూడి పట్టాభి రామారావు ఎంపీటీసీ కుమార్ రాజా వివరించారు. స్పందించిన ఎంపీడీవో మంచినీటి చెరువును పరిశీలించి సమస్యను పై అధికారుల దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కరించేలా అన్ని విధాల కృషి చేస్తానని ఎంపీడీవో అనూహ్య తెలిపారు. కార్యక్రమంలో సిద్దినేని రజిని నాలుగో వార్డ్ సభ్యులు వెంకటేశ్వరరావు తదితరు గ్రామస్తులు పాల్గొన్నారు.

కేడీసీసీ బ్రాంచ్ నూతన భవన ప్రారంభోత్సవం

విశాలాంధ్ర-గుడ్లవల్లేరు : మండల కేంద్రమైన గుడ్లవల్లేరులో నూతనంగా నిర్మించిన కేడీసీసీ బ్యాంక్ గుడ్లవల్లేరు బ్రాంచ్ నూతన భవన ప్రారంభోత్సవం శుక్రవారం ఘనంగా జరిగాయి. ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే కొడాలి నానికు రైతులు, గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. ఎమ్మెల్యే నాని పూజా కార్యక్రమాలు నిర్వహించగా, జడ్పీ చైర్మన్ ఉప్పాల హారిక బ్యాంక్ భవనాన్ని ప్రారంభించారు. భవనంలో ఇతర విభాగాలు ప్రారంభించిన కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ తాతినేని పద్మావతి, శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాని మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో రైతాంగ అభివృద్ధికి రుణాలు మంజూరు చేస్తూనే, రైతన్నల సంక్షేమానికి సీఎం జగన్ నాయకత్వంలోని వైసీపీ ప్రభుత్వం అన్ని విధాలుగా కృషి చేస్తుందన్నారు. రైతులకు చేయూతనిచ్చే కార్యక్రమాలను నిర్వహించడంతో పాటు, పదకొండు వేల కోట్ల వృద్ధితో కేడీసీసీ బ్యాంక్ రాష్ట్రంలోనే ముందు వరసలో నిలవడం బ్యాంక్ కమిటీ సభ్యుల పనితీరుకు నిదర్శనమని ఎమ్మెల్యే నాని కొనియాడారు. రాష్ట్రంలోని పేద వర్గాలు మరియు రైతాంగ అభివృద్ధికి సీఎం జగన్ చేస్తున్న మంచి కార్యక్రమాలు ఎనలేనివని అన్నారు. ప్రజలకు విద్య, వైద్యాన్ని అందుబాటులోకి తేవడంతో పాటు వారి సంక్షేమానికి ఎనలేని కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహిస్తున్న సీఎం జగన్ ను ఆశీర్వదించి, వైసిపి ప్రభుత్వానికి ప్రజలు మద్దతుగా నిలవాలని ఎమ్మెల్యే కొడాలి నాని పిలుపునిచ్చారు. సీఎం జగన్ చేస్తున్న ప్రజాహిత కార్యక్రమాల్లో భాగస్వామ్యం కావడం సంతోషకరమని జడ్పీ చైర్మన్ హారిక, కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ తాతినేని పద్మావతి హర్షం వ్యక్తం చేశారు. బ్యాంకు నూతన భవన ప్రారంభోత్సవ వేడుకల్లో ఎంపీపీ కొడాలి సురేష్,బ్యాంకు పర్సన్ ఇంచార్జ్ కమిటీ సభ్యులు పడమటి సుజాత, కొమ్మినేని రవిశంకర్, రవీంద్ర రానా, తలుపుల వెంకట కృష్ణారావు, వెంకయ్య, భూక్యరాణి, మండల వైసీపీ కన్వీనర్ సాయన రవి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు దుక్కిపాటి శశిభూషణ్,పాలేటి చంటి, గుడ్లవల్లేరు మండల వైసీపీ బూత్ కమిటీల ఇన్చార్జ్ కోటప్రోలు నాగు, మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ పెన్నేరు ప్రభాకర్, దుగ్గిరాల శేషుబాబు, శ్రీ కొండలమ్మ దేవస్థానం ధర్మకర్తల కమిటీ చైర్మన్ శేషం గోపి, గుడివాడ వైసిపి అధ్యక్షుడు గొర్ల శ్రీను, బ్రాంచ్ పరిధిలోని బ్యాంక్‌ల చైర్మన్లు, పాల్గొన్నారు.

అంబికా రాజాను సత్కరించిన శింగంశెట్టి

విశాలాంధ్ర-విజయవాడ కల్చరల్: ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన సందర్భంగా అంబికా అగరబత్తి సంస్థల అధినేత అంబికా రాజాను శ్రీ కళా భారతి అధ్యక్షుడు శింగంశెట్టి చంద్రశేఖర్ శ్రీ కళాభారతి కార్యాలయంలో శుక్రవారం సత్కరించారు. ఈ సందర్భంగా అంబికా రాజా మాట్లాడుతూ ఆర్యవైశ్యుల సంక్షేమానికి, అభ్యున్నతికి పాటుపడతానని అన్నారు. కన్యకా పరమేశ్వరి మాత కృపతో అన్ని రంగాలలో ఆర్య వైశ్యులు ముందుండేట్లు కృషి చేస్తానని, పదవికి వన్నె తీసుకువస్తూ తన సహాయ సహకారాలు ఆర్యవైశ్యులకు సదా ఉంటాయన్నారు.

ఇగ్నో ప్రవేశాలకు దరఖాస్తుల స్వీకరణ

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): ఇందిరా గాంధీ జాతీయ సార్వత్రిక విశ్వ విద్యాలయంలో జనవరి 2024 నుంచి ప్రారంభమయ్యే విద్యా సంవత్సరానికి ఆన్ లైన్ ద్వారా పోస్ట్ గ్రాడ్యుయేట్, డిగ్రీ, డిగ్రీ ఆనర్స్, పీ.జీ. డిప్లొమా, డిప్లొమా సర్టిఫికెట్ కోర్సులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు విజయవాడ ప్రాంతీయ కేంద్రం రీజనల్ డైరెక్టర్ డాక్టర్ కె. సుమలత శుక్రవారం పత్రికలకు విడుదల చేశారు. అలాగే సీఏ కోర్స్ చదువుతున్న విద్యార్థులకు ఇగ్నో నిర్వహించే ప్రత్యేక బి. కాం, ఎంకామ్ కోర్సులకు కూడా ఆన్లైన్ ద్వారా దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు తెలిపారు. ఆన్ లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవడానికి ఆఖరు ఈనెల 31వ వరకు చెల్లించవచ్చని తెలిపారు. పీ.జి రెండవ సంవత్సరం, డిగ్రీ రెండవ, మూడవ సంవత్సరం సెమిస్టర్ విధానం లో చదివే విద్యార్థులు రీ-రిజిస్ట్రేషన్ ఫీజును ఆన్లైన్ ద్వారా జనవరి 29వ తేదీ వరకు చెల్లించవచ్చని పేర్కొన్నారు. అలాగే విద్యార్థులు బి. ఏ, బి.కాం డిగ్రీ కోర్సులకు ఫీజు మినహాయింపుతో ఆన్లైన్ ద్వారా కొత్త అడ్మిషన్ రీ-రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని తెలిపారు. ఇతర వివరాలకు ఇగ్నో వెబ్ సైట్ ని లేదా కొత్తపేటలోని హిందూ హైస్కూల్ ప్రాంగణంలో గల ఇగ్నో ప్రాంతీయ కేంద్రాన్ని స్వయంగా గాని లేదా 0866-2565253 ఫోన్ నెంబర్ ద్వారా సంప్రదించవచ్చని తెలియచేసారు.

పూసపాటి కృష్ణంరాజు కథా సంపుటి ఆవిష్కరణ

విశాలాంధ్ర-విజయవాడ (చిట్టినగర్): పాత్రికేయులు తాడి ప్రకాష్ అధ్యక్షత వహించి మాట్లాడుతూ, రాజ్యాలు పోయినా భేషజాలు మిగిలిన రాజుల జీవితాలలోని విషాదాలను హాస్యంగా వ్యక్తీకరించిన రచయిత పూసపాటి కృష్ణంరాజు అన్నారు. తమ సామాజికవర్గంలోని లోపాల గురించే తామే విమర్శించుకోగలగడం విశేషమన్నారు. చాలా తక్కువ కథలతో సాహిత్యంలో సుస్థిరస్థానం ఏర్పాటు చేసుకున్న ఘనత పూసపాటి కృష్ణంరాజుకు దక్కుతుందని ప్రముఖ రచయిత కల్లూరి భాస్కరం చెప్పారు. ఆయనను ప్రముఖ రచయిత పతంజలి తన గురువుగా భావించారన్నారు. తన కథలో మారుమూల శ్రీకాకుళం మాండలికాన్ని హృద్యంగా పొదిగారన్నారు. మహ్మద్ ఖదీర్ బాబు మాట్లాడుతూ పుస్తకమహోత్సవంలో స్థానిక విద్యార్థులను మిళితం చేయాలని సూచించారు. కథలు ఆదర్శవంతంగా ఉండాలనే నియమం తెలుగు కథలకే ఉందన్నారు. కూనపరాజు కుమార్ తెలుగులో కథా సాహిత్యాన్ని మళ్లీ ఉన్నతస్థాయికి తీసుకువెళ్లేందుకు సాహిత్యప్రేమికులంతా ప్రయత్నించాలన్నారు. ఆ పయత్నంలో భాగంగా ఈ కథాసంపుటి ఆవిష్కరణ చేస్తున్నామన్నారు. కానీ కేవలం రససిద్ధి కోసం ఒకానొక సామాజిక పరిణామాన్ని చిత్రీకరించడం కోసం కథలు రాసిన కొద్దిమందిలో పూసపాటి కృష్ణంరాజు ఒకరన్నారు. సభలో సాహితీ ప్రచురణల ప్రతినిధి సాందీపని పాల్గొన్నారు.

మూడో రోజుకు భవానీ దీక్షల విరమణ

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): ప్రసిద్ధి పుణ్యక్షేత్రం ఇంద్రకీలాద్రి పై భవానీ దీక్షల విరమణ మూడవ రోజుకు కొనసాగుతోంది. ఇంద్రకీలాద్రి దుర్గమ్మ ఆలయంలో భక్తులతో పోటెత్తింది. దుర్గమ్మ నామస్మరణతో ఇంద్రకీలాద్రి మార్మోగుతోంది. వినాయకగుడి నుంచి అమ్మవారి సన్నిధి వరకు క్యూలైన్ మార్గంలో భవానీ దీక్షధారులు అమ్మవారిని దర్శించుకుంటున్నారు. తెల్లవారుజాము నుంచి భవానీలు క్యూలైన్‌ల్లో బారాలు తీరుతున్నారు. గిరి ప్రదక్షణ అనంతరం కృష్ణానదిలో పుణ్యస్నానాలు అచరించారు. అనంతరం వినాయకగుడి వద్ద నుంచి క్యూలైన్ మార్గం ద్వారా కొండపైకి చేరుకుంటున్నారు. అమ్మవారిని దర్శించుకుని శివాలయం మీదుగా మెట్ల మార్గం ద్వారా కిందకు దిగి హోమగుండల వద్ద ఇరుముడులు సమర్పించారు. రెండోవ రోజు సుమారు 80 మంది భవానీలు అమ్మవారిని దర్శించుకున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు. రాబోయే రెండు రోజుల్లో భక్తులు సంఖ్య పెరిగే అవకాశం ఉందని తెలియజేశారు. భక్తులు ఎటువంటి ఇబ్బందులు లేకుండా తగిన ఏర్పాట్లు చేసినట్లు ఆలయ అధికారులు తెలియజేశారు.

పీహెచ్డీ గ్రహీత దుర్గావతికృష్ణ

విజయవాడ-విశాలాంధ్ర(చిట్టి నగర్): విజయవాడ కల్చరల్ దుర్గామల్లేశ్వర సిద్ధార్థ మహిళా కళాశాల గణిత అధ్యాప కురాలు పొన్నెబోయిన వెంకట దుర్గావతి కృష్ణా విశ్వ విద్యాలయం నుంచి గణిత విభాగంలో పి హెచ్ డి సర్టిఫికేట్ పొందారు. ఆమె గ్రాఫ్ థియరీలో 'సమ్ స్టడీస్ ఆర్ సైన్డ్ యూనిడామినేటింగ్ అండ్ సైన్డ్ ఎడ్జ్ యూనిడామినేటింగ్ ఫంక్షన్స్ ఆఫ్ రూటెడ్ ప్రొడక్ గ్రాఫ్స్' అనే అంశంపై ఇబ్రహీంపట్నంలోని ఆర్ కె ఇంజినీరింగ్ కళా శాల ప్రొఫెసర్ డాక్టర్ కె. రామకృష్ణయ్య గైడె న్స్ చేసిన పరిశోధనకు గాను కృష్ణా యూని వర్సిటీ పీహెచ్ డి ఇచ్చారు. దీంతో దుర్గావతిని కళాశాల డైరెక్టర్ విజయలక్ష్మి, ప్రిన్సిపల్ కల్పనలు అభినందనలు తెలిపారు.

మెస్ చార్జీలు, కార్మికుల వేతనాలు పెంచాలి

ఏపీ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్

విశాలాంధ్ర-విజయవాడ : జగనన్న గోరుముద్ద పథకం విద్యార్థి మెస్చార్జీలు పెంచాలని, అందులో పనిచేస్తున్న మహిళా కార్మికుల వేతనాల పెంచాలని ఏపీ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కె.స్రవంతి,ఎమ్.రమేష్ బాబులు డిమాండ్ చేశారు. కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో విజయవాడలోని విద్యాశాఖ మంత్రి క్యాంప్ కార్యాలయంలో మంత్రి బొత్స సత్యనారాయణ, రాష్ట్ర మిడ్ డే మిల్ డైరెక్టర్ కార్యాలయం లో డైరెక్టర్ ఎస్ఎస్ శోభికకు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా గత 20 సంవత్సరాల నుండి మధ్యాహ్న భోజన పథకంలో మహిళా కార్మికులు గౌరవ వేతనం పేరుతో చాలీచాలని వేతనాలతో పని చేస్తున్నారని చెప్పారు. దేశంలో ఎక్కడా లేని విధంగా పేద విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని ఉద్దేశంతో రాష్ట్రంలో జగనన్న గోరుముద్ద పథకాన్ని ప్రవేశపెట్టారని ఇప్పుడున్న పరిస్థితుల్లో రోజురోజుకూ పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరల వల్ల జగనన్న గోరుముద్ద పథకానికి ఇచ్చే మెస్ చార్జీలు పెంచకు పోవడం వల్ల ఏ మూలకూ సరిపోవడం లేదన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా ప్రతి విద్యార్థికి 30 రూపాయలు మెస్‌ర్జీలు పెంచాలని వారు కోరారు. 2019 సంవత్సరంలో కార్మికులు ఆందోళన ఫలితంగా రెండు వేల రూపాయల వేతనం పెంచుతున్నట్లు ప్రకటించారని ఇంతవరకు వారికి వేతనాలు పెంపుదల చేయలేదన్నారు. జగనన్న గోరుముద్ద పథకం వల్ల కార్మికులు పని ఒత్తిడికి గురవుతున్నారని కావున వారికి వేతనాలు పెంపుదల చేయాలని వారు డిమాండ్ చేశారు.వంటగ్యాస్ ప్రభుత్వమే ఉచితంగా సరఫరా చేయాలని, రాజకీయ వేధింపులు అరికట్టేందుకు వారికి ప్రభుత్వ గుర్తింపు కార్డులు ఇవ్వాలని కోరుతున్నామన్నారు.. 60 సంవత్సరాలు దాటిన మధ్యాహ్న భోజన కార్మిక మహిళలకు ప్రత్యేక పెన్షన్ సౌకర్యం కల్పించాలని కోరారు. రాగిజావ, గుడ్డు లు గత 12 నెలలు గా పిల్లలకు పెడుతున్నా వాటికి కుక్కింగ్ ఛార్జ్ లు నెలలుగా చెల్లించలేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే కార్మికుల న్యాయమైన సమస్యలు విద్యార్థిని విద్యార్థులు కార్మికుల వేతనాలు పెంచి నెలనెలా బిల్లులు వేతనాలు చెల్లించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మిడ్ డే మిల్ యూనియన్ రాష్ట్ర సమితి నాయకులు పెంకి లక్ష్మి, బాషా, లాజర్ మరియమ్మ తదితరులు పాల్గొన్నారు.. మంత్రి,డైరెక్టర్ హామీ..పెండింగ్లో ఉన్న మూడు నెలల బిల్లులను తక్షణమే చెల్లిస్తామని వేతనాల పెంపు మేస్ చార్జీల పెంపు తదితర అంశాలను రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

కురుబ,కురుమలకు ఎన్నికల్లో సీట్లు కేటాయించాలి

అర్జునరావును సత్కరిస్తున్న నాయకులు

విశాలాంధ్ర,విజయవాడ (గాంధీనగర్) : జనాభా నిష్పత్తి ప్రకారం రానున్న ఎన్నికల్లో రాజకీయ వాటాను కల్పిస్తే అన్ని స్థానాల్లో విజయం సాధించి మరింత అభివృద్ధి చెందుతామని ఆంధ్రప్రదేశ్ కురుబ,కురుమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు జబ్బల శ్రీనివాసులు తెలిపారు. శుక్రవారం గాంధీనగర్‌లోని ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత డిసెంబర్ 26న మదనపల్లిలో భక్త కనకదాసు 536 జయంతి వేడుకలు, తమ సంఘం 8వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించామన్నారు. ఆ వార్షికోత్సవ సభలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నామని అందులో శాశ్వత గౌరవ అధ్యక్షులుగా తట్టి అర్జునరావు, రాష్ట్ర అధ్యక్షులుగా తనను తిరిగి ఎన్నుకున్నారని తెలిపారు. ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా వెనుకబడిన కురుబ కురుమ సామాజిక వర్గ ప్రజలకు రాబోయే ఎన్నికల్లో అన్ని రాజకీయ పార్టీలు రాజకీయ ప్రాధాన్యత కల్పించాలన్నారు. తమ జనాభా దామాషా ప్రకారం 7 ఎమ్మెల్యే, 2 ఎంపీ,2 ఎమ్మెల్సీ సీటులతో పాటు ముఖ్యమైన కార్పొరేషన్ ఛైర్మన్ పదవులు కేటాయించాలని కోరారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో ఏ రాజకీయ పార్టీ అయితే తమకు ప్రాధాన్యత కల్పిస్తుందో ఆ రాజకీయ పార్టీ గెలుపుకు కృషి చేస్తామన్నారు. అలాగే తిరుపతిలో 5 ఏకరాల భూమి 5 కోట్లు నిధులు ప్రభుత్వం నుండి సాధించి అక్కడ కనక దాస కళ్యాణమండపం,మా పిల్లల విద్యాభివృద్ధి,ఉద్యోగ కోచింగ్‌ల కోసం హాస్టల్ నిర్మిస్తామన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కురుబ, కురుమ, కురువ కుల ప్రజల హక్కు అయిన శ్రీశైలంలోని శ్రీ బీరప్ప సాధనాన్ని తెలంగాణ రాష్ట్ర సంఘం నుండి మన స్వాధీనం చేసుకొవటానికి యుద్ధ ప్రాతిపదికిన చర్యలను తీసుకోబోతున్నాం అన్నారు. గత పాలకులు తమను నిర్లక్ష్యం చేశారని తమను గుర్తించిన వారికే తమ మద్దతు ఉంటుందన్నారు. కురుబ కుల రాజకీయ, సామాజిక, వైద్య, విద్యా అన్ని రంగాలలో ముందుండటకు మన రాష్ట్ర సంఘ కార్యాచరణ రూపొందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు తట్టి అర్జున్ రావు, వర్కింగ్ ప్రెసిడెంట్ కే రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు

భవానీ దీక్షల విరమణకు పటిష్ట బందోబస్తు: సీపీ

విశాలాంధ్ర -విజయవాడ (క్రైం): భవానీ దీక్షల విరమణకు మరింత పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు చేస్తున్నట్లు సీపీ కాంతి రాణా అన్నారు. ఇంద్రకీలాద్రి పై జరుగుతున్న భవాని దీక్షా విరమణల సందర్భంగా శుక్రవారం రాత్రి నుండి నగరంలో పెరగనున్న భవానీ భక్తుల రద్దీ దృష్టిలో ఉంచుకుని శుక్రవారం దుర్గా ఘాట్ సమీపంలోని మోడరన్ గెస్ట్ హౌస్ నందు బందోబస్త్ నిర్వహించే అధికారులతో నగర పోలీస్ కమిషనర్ కాంతి రాణా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఎక్కడా ఎటువంటి అవాంచనీయ సంఘటలు జరుగకుండా ఉండేందుకు తగు సూచనలను సలహాలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మట్లాడుతూ రాత్రి నుంచి రాష్ట్రంలోని నలుమూలల నుంచి భవాదీ ధారులు అమ్మవారి దర్శనానికి అధిక సంఖ్యలో వస్తారని తెలిపారు. బందోబస్తు నిర్వహించే ప్రదేశాల్లో భక్తులు ఎక్కడా నిలబడకుండా కదులుతూ ముందుకు వెళ్లే విధంగా చూడాలన్నారు. దర్శనం అనంతరం కనకదుర్గనగర్‌లోని హోమగుండలు, ఇరుముడులు, ప్రసాదం కౌంటర్లు వద్ద పటిష్ట బందోస్తు ఏర్పాటు చేశామన్నారు. సిబ్బంది నిర్లక్ష్యం వహించకుండా విధులు సక్రమంగా నిర్వహించాలన్నారు. ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ సమావేశంలో డీసీపీ విశాలగున్ని, ట్రాఫిక్ డీసీపీ కే.చక్రవర్తి, ఆలయ ఈవో కేఎస్.రామారావు, పశ్చిమ ఏసీపీ డాక్టర్ హనుమంతరావు, తదితర పోలీసు అధికారులు పాల్గొన్నారు.

రా కదలి రా బహిరంగ సభకు కదిలిరావాలి: గద్దె

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : మాజీ సీఎం చంద్రబాబు నాయుడు నేతృత్వంలో తిరువూరులో జరిగే రా కదిలి రా బహిరంగ సభకు పెద్ద ఎత్తున తరలి వచ్చి విజయవంతం చేయాలని ఎమ్మెల్యే గద్దె రామమోహన్‌రావు పిలుపునిచ్చారు. స్థానిక ఆటోనగర్‌లోని టీడీపీ జిల్లా కార్యాలయంలో శుక్రవారం తూర్పు నియోజక వర్గం సమన్వయ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సభ విజయవంతం చేయటం ద్వారా వచ్చే ఎన్నికల్లో ప్రజాతీర్పు ఏ విధంగా ఉండబోతోందో తెలియజెప్పాలన్నారు. నియోజక వర్గంలోని ప్రతి డివిజన్ నుంచి నాయకులు, కార్యకర్తలు, పార్టీ సభ్యులు, సానుభూతి పరులు, ప్రజలు పెద్ద ఎత్తున సభకు హాజరు కావాలని అందుకు అవసరమైన ఏర్పాట్లు తాను సమకూర్చుతానన్నారు. అరాచకం, అన్యాయం, ప్రజా వ్యతిరేక పాలన చేస్తోన్న వైసీపీ ప్రభుత్వాన్ని గద్దె దించేందుకు ప్రతి ఒక్కరూ సైనికుల్లా పని చేయాలన్నారు. రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా బావించి సమన్యాయం పాటించే టీడీపీదే వచ్చే ఎన్నికల్లో విజయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల కార్పొరేషన్ మాజీ చైర్మన్ జీ.కోటేశ్వరరావు, బీసీ నాయకులు కే.బుల్లయ్య, మాజీ కార్పొరేటర్ సీహెచ్.గాంధీ, మార్పొరేటర్లు ఎం.ప్రసాద్, డీ.అపర్ణ, పీ.సాయిబాబు, సీహెచ్.ఉషారాణి, నాయకులు నాగేంద్రరెడ్డి, దేవానందం, దుర్గారావు, అన్నారావు, చిన్నా, శిరీషాగాంధీ పాల్గొన్నారు.

అమ్రిత సాయిలో ఓటు నమోదుపై అవగాహన

విశాలాంధ్ర- కంచికచర్ల: అమ్రిత సాయి ఇంజనీరింగ్ కళాశాలలో విద్యార్థిని విద్యార్థులకు ఓటు నమోదు పై అవగాహనా కార్యక్రమం నిర్వహించామని కళాశాల సెక్రటరీ %ఆ% కరస్పాండెంట్ శ్రీ కె రామ్మోహన రావు తెలిపారు. కళాశాల ఎన్.యస్ .యస్ యూనిట్ ఆధ్వర్యం లో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన విశ్రాంత ఉద్యోగి సంఘం అధ్యక్షులు ఎస్.రామ మోహన రావు మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకోవాలని, ప్రజాస్వామ్యం లో ఓటు హక్కు వినియోగించుకోవటం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలియ చేసారు. ఓటు హక్కు అనేది ఒక ప్రాథమిక హక్కు అని, స్థిరమైన ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయటానికి ఓటు కీలకం అని , ప్రజాస్వామ్యానికి ఓటు ఒక వజ్రాయుధం అని , దీనితో ఒక దేశ భవిష్యత్తు ఆధారపడి వుంది అని తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ డా ఎం యమ్ శశిధర్ మాట్లాడుతూ యువత ఓటు చాలా కీలకం అని ప్రతి ఒక్కరు ఓటుకు నమోదు చేసుకోవటం తో పాటు, ఓటు హక్కుని వినియోగించు కోవాలని సూచించారు. ఇంకా ఎవరైనా నమోదు చేసుకొని వారు ఉంటే సదస్సు లో వివరించిన విధంగా ఆన్ లైన్ లో అధికారిక వెబ్ సైట్ లో నమోదు కావాలని కోరారు. ఈ కార్యక్రమం లో కళాశాల అకాడమిక్ డైరెక్టర్ డాక్టర్ పి. చిరంజీవి పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా ఓటు నమోదు ప్రక్రియను విద్యార్థులకు వివరించారు, అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్ డాక్టర్ ఎం.శ్రీదేవి , అధ్యాపకులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

కూలీల న్యాయమైన సమస్యలు పరిష్కరిస్తాం

విశాలాంధ్ర-విజయవాడ: ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ ట్రాన్స్‌పోర్టు డిపార్టుమెంట్‌లో ఏపీపీటీడీ లైసెన్స్ కూలీలకు న్యాయబద్ధంగా రావలసిన సౌకర్యాలను ప్రభుత్వంతో మాట్లాడి తప్పకుండా కల్పిస్తామని సీటీఎం బసిరుద్దీన్, ఏటీఎం మోషే తెలిపారు. విజయవాడ పండిట్ నెహ్రూ బస్టాండ్ ఆవరణలో జరిగిన లైసెన్స్ కూలీల సమావేశానికి ఏపీపీటీడీ అధికారులు హాజరై లైసెన్స్ కూలీల సమస్యలన్నీ క్షుణ్ణంగా విని పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా సీటీఎం, ఏటీఎం మాట్లాడుతూ లైసెన్స్ కూలీలు గవర్నమెంట్ ఆధ్వర్యంలో నడుస్తున్న కార్గో సంస్థలో ఎగుమతి దిగుమతిలో కీలక పాత్ర పోషిస్తున్నారని అలాంటి లైసెన్స్ కూలీలకు చట్టబద్ధంగా రావలసిన సౌకర్యాలు కల్పించాలని ప్రభుత్వానికి విన్నవిస్తామని గట్టి హామీ ఇచ్చారు. అయితే పనిలో జాగ్రత్తలు తీసుకోవాలని కస్టమర్లు ఎలాంటి ఇబ్బందులు పడకుండా వారి సరుకులు వారు నిర్దేశించిన స్థలానికి చేరాలని హ్యాండ్లింగ్ స్మూత్ గా నిర్వహించాలని డ్యూటీలు క్రమశిక్షణగా చేయాలని సూచించారు. యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ఎస్ వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ లైసెన్స్ కూలీలకు ఇన్సూరెన్స్ ఇవ్వాలని రెన్యువల్ పీరియడ్ ఆరు నెలలకు కాకుండా సంవత్సరానికి పెంచాలని అలాగే ధరలకు అనుగుణంగా కూలి రేట్లు పెంచాలని డిమాండ్ చేశారు. యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేముల రాంబాబు మాట్లాడుతూ లైసెన్స్ కూలీలకు రోజువారి బిల్లు సక్రమంగా చెల్లించాలని కూలీలు 24 గంటలు కష్టపడి పనిచేస్తున్న కూలీలకు సామాజిక భద్రత పని భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి వాసు మేస్త్రీలు గుంజ వాసు దండగల శ్రీనివాసరావు వెంకట్రావు సురేష రమేష కొండ వెంకటప్పయ్య తదితరులు లైసెన్స్ కూలి కార్మికులు పెద్ద ఎత్తున హాజరు కావడం జరిగింది.

విశాలాంధ్ర ఎన్టీఆర్ జిల్లా

గాయకులు శ్రీనివాసరావు, జోషిలకు సత్కారం

విశాలాంధ్ర-విజయవాడ కల్చరల్: ప్రభుత్వ ఉద్యోగులుగా బాధ్యతలు నిర్వహిస్తూ గాయకులుగా అందరి అభిమానాన్ని పొందుతూ తమకొక గుర్తింపు పొందిన శ్రీనివాసరావు, జోషిలకు ఆత్మీయ పూర్వక ఘన సత్కారం జరిగింది. జెపి అండ్ రాజ్ స్వరాంజలి టాలెంట్ ఆర్కెస్ట్రా 35 వ వార్షికోత్సవం సందర్భంగా శుక్రవారం సాయంత్రం హనుమంతరాయ గ్రంథాలయం కళావేదికపై సుస్వరాభిషేకం పేరిట జరిగిన సినీ సంగీత విభావరి కార్యక్రమంలో ఆహుతుల హర్షధ్వానాల మధ్య వారికి ఘన సత్కారం జరిగింది. సంస్థ వ్యవస్థాపకుడు, గాయకుడు ఆదిరాల జయప్రభు పర్యవేక్షణలో అభిమానులు వారిని పూలదండలతో ముంచెత్తి దుశ్శాలువలతో వారి అభిమానాన్ని చాటుకున్నారు. అతిథులుగా బివి వీరభద్ర రావు, ఎం వెంకటపతి, సిహెచ్ సిహెచ్ బాబు, ఎ ఎస్ డి అలీ, జిలాని ఖాన్, విజయకుమార్, పరుచూరి విజయలక్ష్మి తదితరులు పాల్గొని సత్కార గ్రహీతల కళా సేవకులుగా, కళా పోషకులుగా అందిస్తున్న సహకారం మన సంస్కృతిని మనం పరిరక్షించుకుంటున్నట్లేనని తెలిపే అటువంటి వ్యక్తిత్వం, వక్తృత్వం, మిత్రత్వం, దాతృత్వం కలిగిన వారిని సత్కరించుకోవడం ఎంతో ముదావహమని అంటూ వారికి అభినందనలు తెలిపారు.

సుస్వరాల గానలహరి సినీ సంగీత విభావరి....

అదే వేదికపై జరిగిన సినీ సంగీత విభావరి సుస్వరాలను పండిస్తూ సాగింది. గాయకుడు డేవిడ్ రాజు వ్యాఖ్యాతగా వ్యవహరించగా గాయని గాయకులుగా రత్నకుమారి, అమలారాణి, రేష్మ, సువర్ణలక్ష్మి, అనురాధ, భావన, జయప్రభు, ఒమ్మి రమాశంకర్, ఆదిరాల బాల పృధ్విరాజ్, డేనియల్, రామభద్రకుమార్, రాకి వి సురేష్, ప్రిన్స్, మధుసూదనరావులు పలు చిత్రాలలోని పాటలను భావ రసభరితంగా పాడి వినిపించారు.

సరియైన ఉచ్చారణే భాషకు ప్రాణం పోస్తుంది..



విశాలాంధ్ర-విజయవాడ(చిట్టినగర్): సరియైన ఉచ్చారణే ఏ భాషకైనా ప్రాణం పోస్తుంది కనుక అందరూ తెలుగుభాషలో చేస్తున్న ఉచ్చారణా దోషాలను తెలుసుకుని సరిచేసుకోవాలని మైనారిటీ సంక్షేమశాఖ కమీషనర్ ఏఎండీ ఇంతియాజ్ అహ్మద్ అన్నారు. 34వ విజయవాడ పుస్తక మహోత్సవం తొమ్మిదోరోజు శుక్రవారం కేతు విశ్వనాథ రెడ్డి సాహిత్య వేదికపై శ్రీమతి సత్తి లలితారెడ్డి రచించిన 'సరియైన ఉచ్చారణ' పుస్తకాన్ని ఐఏఎస్ అధికారి ఆయన ఆవిష్కరించారు. పాణ్యం దత్తశర్మ పుస్తకంలో విశేషాలను వివరించారు. ఈ పుస్తకం చదవడం వల్ల ఆంగ్లంలో ఉచ్చారణాదోషాలను సరిచేసుకోవడం తేలికవుతుందన్నారు. సత్తి సునీల్, డా. జెట్టి ఎలమంద సభలో పాల్గొన్నారు. గోళ్ల నారాయణరావు సభకు అధ్యక్షత వహించారు. సరియైన ఉచ్చారణతో పలకడంలోని గౌరవాన్ని అర్థం చేసుకోవాలన్నారు.

కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలి: తాతయ్య

విశాలాంధ్ర - పెనమలూరు: కాంట్రాక్టు వర్కర్స్కు కనీస వేతనం 26వేలు ఇవ్వాలని ఏఐటియుసి కృష్ణా జిల్లా కన్వీనర్ టి తాతయ్య డిమాండ్ చేశారు ఏపీ సర్వ శిక్ష ఆధ్వర్యంలో 26 జిల్లాల నుండి వేలాదిమంది సర్వ శిక్ష కాంట్రాక్ట్ వర్కర్స్ విజయవాడ నగరంలోని పడమటి సెంటర్లు జడ్పీ హైస్కూల్ పక్కన ఎస్ డి రాష్ట్ర కార్యాలయం దగ్గర వేలాదిమంది హై స్కూల్ రహదారిపై బయటాయించారు. ప్రధానంగా రాష్ట్రంలో ఉన్నటువంటి 26,000 మందిని పర్మినెంట్ చేయాలని, తక్షణమే కనీస వేతనం రూ 26,000 ఇవ్వాలని, ప్రభుత్వ గుర్తింపు ఇవ్వాలని కోరుతూ నినాదాలు చేసినారు ఈ కార్యక్రమంలో కృష్ణాజిల్లా ఏఐటియుసి కన్వీనర్ టీ తాతయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో చాలీచాలని జీతాలతో అధిక పని భారంతో పనిచేస్తున్నటువంటి విద్యాశాఖలోని కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ ఉద్యోగస్తులను తక్షణమే ప్రభుత్వం పరిశీలించి విద్యాశాఖలో పర్మినెంట్ ఉద్యోగస్తులుగా ప్రకటించాలని, లేనిపక్షంలో ఏఐటియుసి ఆధ్వర్యంలో సర్వ శిక్ష దోస్తులు సమస్యలు పరిష్కారం అయ్యేవరకు పోరాటాలు నిర్వహిస్తామని ప్రభుత్వానికి హెచ్చరిక చేసినారు. ఈ కార్యక్రమంలో సర్వ శిక్ష జిల్లా అధ్యక్షులు టీ పోతురాజు గారు కూడా పాల్గొన్నారు.

జీ తెలుగు డ్రామా జూనియర్స్ సీజన్ 7 ఆడిషన్స్ ప్రారంభం

విశాలాంధ్ర విజయవాడ లబ్బీపేట: జీ తెలుగు ప్రతిష్టాత్మక కార్యక్రమం డ్రామా జూనియర్స్ సరికొత్త సీజన్తో మీ ముందుకు వచ్చేస్తోంది. ఈసారి తెలుగు రాష్ట్రాల్లోని పిల్లలతోపాటు ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రతిభావంతులైన పిల్లలకు అవకాశం కల్పిస్తోంది. చిన్న పిల్లల్లో నటనా ప్రతిభను వెలుగులోకి తెచ్చే లక్ష్యంతో డ్రామా జూనియర్స్ సీజన్ 7 ప్రారంభించేందుకు సన్నాహాలు ప్రారంభించామన్నారు. 3 నుంచి 13 సంవత్సరాల వయస్సు గల మీ పిల్లలకు డ్యాన్స్, పాటలు పాడటం, నటన, మ్యాజిక్ ట్రిక్స్, మార్షల్ ఆర్ట్స్ తో పాటు మరేదైనా టాలెంట్ ఉన్నా ఇదే చక్కని అవకాశమన్నారు. జీ తెలుగు పాపులర్ షో డ్రామా జూనియర్స్ సీజన్ 7 ఆడిషన్స్ తో మునుపెన్నడూ లేని విధంగా బిగ్ స్టేజ్ పై మెరిసే ఈ సువర్ణావకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. పిల్లల్లోని టాలెంట్ని ప్రతిబింబించేలా 2 నిమిషాల నిడివి గల వీడియోను %DramaJuniorsS7Auditions.Zee5.com% లో పోస్ట్ చేయాలనీ, లేదా 9100054301 %dramajuniorsseason7@gmail.com $% 5 కూడా పంపించవచ్చన్నారు. లిప్ సింక్ ఉన్న వీడియోలు పరిగణనలోకి తీసుకోబడవని వివారించారు.

ఖాతాదారుల సంక్షేమమే లక్ష్యం: సత్యనారాయణ

విశాలాంధ్ర బ్యూరో, మచిలీపట్నం: ఖాతాదారుల సౌకర్యార్థం ముందుకు వెళుతున్న బ్యాంక్ ది విశాఖ పట్నం కో-ఆపరేటివ్ బ్యాంక్ అని డైరెక్టర్ జేవి సత్యనారాయణమూర్తి అన్నారు. శుక్రవారం సిరి కళ్యాణమండపంలో జరిగిన పదవ వార్షికోత్సవ వేడుకలలో సభకు అధ్యక్షత వహించిన ఆయన మాట్లాడుతూ స్థాపించిన 10 సంవత్సరాలలోనే బ్యాంకు ప్రజలలో నమ్మకం విశ్వాసం పెంపొందించి ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించి ముందు కు వెళ్తున్నామన్నారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న పివి ఫణికుమార్ మాట్లాడుతూ సహకార రంగాలను బలోపేతం చేస్తే ఉపాధి అవకాశాలు పెంపొంది ఖాతాదారులకు మరిన్ని సేవలు అందించే అవకాశం కలుగుతుంది అన్నారు. ఆత్మీయ అతిథిగా విచ్చేసిన కేడీసీసీ బ్యాంక్ సీఈవో ఏ శ్యామ్ మనోహర్ మాట్లాడుతూ కో-ఆపరేటివ్ బ్యాంకుల బలోపేతానికి పటిష్ట చర్యలు తీసుకుంటే ఖాతాదారుల భద్రత భవిత రెట్టింపు అవుతాయని, స్థాపించిన 10 సంవత్సరాలలోనే బ్యాంకు పురోభివృద్ధిని సాధించడం పట్ల సిబ్బంది పనితీరు పై హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ బ్యాంకుల డైరెక్టర్లు, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి అడ్డాడ ప్రసాద్, మచిలీపట్నం సిపిఐ నాయకులు మోదమూడి నాగరాజు, నిర్మల, ఎల్ఐసి ఎంప్లాయిస్ కోపరేటివ్ బ్యాంక్ ముఖ్య కార్యనిర్వహణాధికారిణి చింతా రాజేశ్వరి, మచిలీపట్నం కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ చైర్మన్ పల్లపోతు సుబ్రహ్మణ్యేశ్వర రావు, వాసవి మ్యూచువల్లీ ఎయిడెడ్ కోఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్ డైరెక్టర్ బాబా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE VII ADDITIONAL DISTRICT JUDGE AT VIJAYAWADA
E.P. No. 1192/2021 IN A.O.P. No. 655/2018
Between :
M/s INDUSIND BANK Ltd..... **DECREE HOLDER**
and
M/s AMITH ENTERPRISES Pvt. Ltd.
Rep. by Subramanya Ganga Rao
And Another... JUDGEMENT DEBTORS
Judgment Debtor No. 1:
1. M/s Amith Enterprises Pvt.Ltd.
Rep. by its Managing Director,
M. Subramanya Ganga Rao,
R/o. Flat No. 401, 4th Floor,
Arjun Manor, Srinivasa Nagar
Bank Colony, 8th Cross Road,
Vijayawada - 520 008. NTR Dist.
Please take notice that in the above D.Hr. filed a E.P. against you, the same was posted for your appearance on 12-01-2024. If, you fail to appear in the above matter before the above said Hon'ble Court at 10-30 A.M. either in person or through your advocate. The E.P. Will be decided in your absence and set-exparte.
(by order of the Hon'ble VII Additional District Judge at Vijayawada)
PAVAN KUMAR P.
KIRAN KUMAR P.
Advocates
Vijayawada-2
Mobile : 98492 74629
Date of Hearing: 12-01-2024.

కొసమట్టం ఫైనాన్స్ లిమిటెడ్,
కొసమట్టం సిటీ సెంటర్, ఫ్లోర్ నెం. 4 అండ్ 5,
టి.వి. రోడ్డు, కొట్టయమ్, కేరళ-686001

బంగారు ఆభరణముల వేలం ప్రకటన

కొసమట్టం ఫైనాన్స్ లిమిటెడ్.

ఇందుమూలముగా మీకు తెలియజేయుడమేమనగా ఇక్కడ కొసమట్టం ఫైనాన్స్‌లో బంగారం మీద ఋణం, వడ్డీ కట్టక గడువు సమయం మించిపోయిన బంగారము క్రింద తెలుపబడిన జి.యల్.నెంబర్ల ప్రకారం బహిరంగంగా వేలం వేయుచున్నాము. ఈ వివరాలు ముందే మేము మీకు రిజిస్టర్డు లెటర్స్ ద్వారా తెలియచేసినాము. ఇదే వివరాలు ఏదైనా బ్రాంచిలో వేలము వేయుచున్నామో అదే బ్రాంచిలో జి.యల్.నెంబర్ల ప్రకారం నోటీసు బోర్డులో పెట్టడం జరిగింది.

బంగారం వేలం వేయు స్థలం : వేలం వేయు బంగారం వివరములు :

కృష్ణాజిల్లా (పాత) : కొసమట్టం ఫైనాన్స్ లిమిటెడ్, మాచవరం బ్రాంచి, డోర్ నెం. 32-26-12/బి/2, కార్మికనగర్, పోస్టాఫీస్ ఎదురుగా, మాచవరం, విజయవాడ-520 004. ఫోన్ : 0866-2435459, తేది: 17-01-2024 ఉదయం 9:30 గంటలకు

అజిత్‌సింగ్‌నగర్: 8594 8595 8648 8661 8667 8668 8696 8703 8704 8705 8744 8758 8786 8788 8797 8851 8864 8891 8951 8964 8969 9007 9018 9025 9044 9069 9071 9083 9086 9096 9102 9155 9163 9176 9190 9192 9197. గన్నవరం: 1015 1028 1076 1078 1086 1087 1108 1116 1117 1125 1142 1160 1161 1170 1177 1184. గుడివాడ: 4270 4276 4358 4363 4364 4374 4375 4446 4483. మాచవరం: 7028 7029 7331 8590 8728 11653 11656 11667 11669 11678 11807 11808 11809 11811 11825 11828 11832 11884 11889 11923 11938 11946 11958 11963 12006 12007 12008 12010 12020 12024 12091 12092 12093. మచిలీపట్నం: 9523 13510 13591 13632 13634 13673 13695 13722 13723 13725 13727 13730 13761 13766 13786 13787 13813 13835 13854 13862 13992 14001 14003 14018 14019 14024 14029 14030 14031 14032 14033 14034 14047 14052 14053 14131 14134 14162 14176 14189 14207 14217 14226 14227 14228 14238 14244 14249 14256 14260 14281 14291 14299 14301 14303 14316 14317 14318 14320 14326 14327 14351 14356 14366 14368 14370 14375 14381 14391 14409 14412 14426 14427 14430 14432 14447 14468 14470 14473 14478 14532 14533 14550. నూజివీడు: 13575 13636 13638 13639 13641 13642 13666 13691 13692 13702 13703 13713 13726 13741 13780 13794 13866 13878 13892 13897 13901 13946 14010 14015 14021 14044 14057 14078 14100 14111 14114 14154 14155 14186 14189 14213 14239. వన్‌టౌన్ - విజయవాడ : 1822. తిరువూరు : 4012 4014 4023 4026 4048 4052 4081 4084 4135 4136 4180 4207 4208 4210 4223 4233 4241 4253 4254 4255 4273 4288 4299 4300 4306 4310 4314 4315 4316 4319 4323 4325 4337 4375 4380 4381 4399 4409 4415 4416 4417 4429 4430 4431 4455 4475 4477 4490 4491 4495 4497 4511 4520. ఉయ్యూరు: 9087 19727 22173 22199 22265 22269 22275 22286 22287 22296 22297 22299 22300 22302 22308 22310 22312 22375 22379 22388 22389 22394 22449 22536 22591 22614 22633 22649 22682 22687 22688 22704 22731 22743 22782 22799 22801 22809 22810 22811 22840 22945 22979 22980 22991 22997 23000 23018 23038 23039 23071 23089 23097 23099 23121 23124 23133 23149 23197 23203 23214 23221 23228 23251 23286 23292.

నోట్: 1) వేలంలో పాల్గొనదలచినారు రూ. 1,00,000/- కొసమట్టం ఫైనాన్స్ లిమిటెడ్ పేరుపైన ఆర్‌టిజిఎస్ లేదా డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా ఉ. 11. గం. లోపు డబ్బు డిపాజిట్ చేయాలి. వేలం తరువాత ఎవరు డిపాజిట్ చేస్తారో వారికి డబ్బు వెనక్కి ఇవ్వబడును. (2) వేలానికి వచ్చినవారు గుర్తింపు కార్డు. లే రెసిడెన్స్ ప్రూఫ్ కచ్చితంగా తీసుకుని రావాలి. లిస్ట్‌లో వున్న మొత్తం బంగారం చేప్పినరోజు వేలం వెయ్యకపోతే మరుసటి రోజు ఆఫీసు పనిచేయు వేళల్లో బంగారు వేలం వేయుడానికి, వేలం సమయాన్ని ఎటువంటి నోటీసు ఇవ్వకుండా మార్చడానికి మా కంపెనీకి పూర్తి అధికారం ఉంది. వేలంలో బంగారం తీసుకున్న వారు 5 శాతం అదేరోజు కట్టాలి. ఒక వారం రోజులలో మిగతా నగదు కట్టి బంగారం తీసుకుని వెళ్ళాలి. తేది, స్థలం మార్పుటకు కంపెని వారికి సర్వహక్కులు కలవు. పూర్తి వివరాల కోసం 16-01-2024వ తేదీ లోపు సంప్రదించగలరు. ఫోన్ : 0866-2435456

తేది: 06-01-2024 విజయవాడ. ఆథరైజ్డ్ ఆఫీసర్, కొసమట్టం ఫైనాన్స్ లిమిటెడ్.

25వ రోజుకు అంగన్‌వాడీల సమ్మె

విశాలాంధ్ర - గుడివాడ : అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ సమ్మె శుక్రవారం 25వ రోజుకు చేరుకున్నది, తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సమ్మె కొనసాగిస్తున్నారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు ఆర్‌సిపి రెడ్డి మాట్లాడుతూ అధికారులు సెంట్రల్ తీయకపోతే మిమ్మల్ని తీసేస్తామని బెదిరిండం దారుమన్నారు. అంగన్వాడి వర్కర్స్‌ల సమస్యలను పరిష్కరిస్తేనే సమ్మెను విరమించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఐద్వా కార్యదర్శి పి.రజిని, కౌలు రైతు సంఘం నాయకుడు బి.వి శ్రీనివాస్‌రావు, అధ్యక్ష కార్యదర్శులు గీత, వాణి, నిర్మల జ్యోతి, అరుణ, త్రివేణి, అమ్మాజీ, మేరీకుమారి, అంగన్వాడి వర్కర్స్ పాల్గొన్నారు.

రాష్టంలో షర్మిలకు ప్రత్యేక స్థానం ఉంది..

విశాలాంధ్ర-గన్నవరం: రాష్టంలో అవకాశం వాద రాజకీయాలు జరుగుతున్నాయని కృష్ణ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వింత సంజీవ రెడ్డి అన్నారు. శుక్రవారం విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాహుల్ గాంధీని ప్రధాని చేయాలని రాజశేఖర్ రెడ్డి కలని ఆ రూపంలో షర్మిల రెడ్డి నెరవేర్చాబోతున్నారని అన్నారు. 40 శాతం ఉన్న టీడీపీ 5 శాతం ఉన్న జనసేన పార్టీ 05 శాతం ఉన్నబిజెపి కలపటం రాష్ట దౌర్భాగ్యం అన్నారు. 50 శాతం ఉన్న వైసిపి కలసి వచ్చే పార్టీలతో పొటిచేస్తుందని అని అన్నారు. రాష్టంలో2 నుండి 3 యంపీ స్థానాలు 10 నుండి 15 అసెంబ్లీ స్థానాలు వస్తాయని అన్నారు. భవిష్యత్‌లో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని అన్నారు.

టీడీపీకి అధికారమే లక్ష్యంగా పనిచేయాలి

విశాలాంధ్ర-ఏ కొండూరు : రానున్న రోజుల్లో టిడిపిని అధికారంలోకి తీసుకురావడమే లక్ష్యంగా ప్రతి ఒక్క కార్యకర్త పని చేయాలని టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు గడ్డి కృష్ణారెడ్డి అన్నారు. ఏ కొండూరు మండలంలోని పాలేటి నాగేశ్వరరావు మార్కెట్ యార్డు నందు జరిగిన టిడిపి మండల పార్టీ సమావేశంలో ముఖ్య అతిథులుగా నక్క ఆనంద్ బాబు దేవినేని ఉమామహేశ్వరరావు చిట్టబత్తుల శ్రీనివాసరావు కొల్లు రవీంద్ర కేశినేని శివనాథ్ చిన్ని శావల దేవ దత్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈ సమావేశాన్ని కార్యకర్తలను నాయకుల్ని ఉద్దేశించి మాట్లాడుతూ ఈనెల 7వ తారీఖున జరగనున్న రా కదిలిరా కార్యక్రమానికి మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశంజాతీయ పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు వస్తున్నారని ఈ కార్యక్రమాన్ని మండలంలో ఉన్న ప్రతి ఒక్క టిడిపి నాయకులు కార్యకర్తలు కలిసికట్టుగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు అన్నారు రాష్ట్రంలో కొనసాగుతున్న అరాచక అవినీతి పాలనను అంత మొందించలనిఅన్నారు రాబోవు రోజుల్లో టిడిపి అధికారంలోకి రావడం తధ్యమని వారు అన్నారు . ఈ కార్యక్రమంలో మాజీ ఏ ఎం సీ చైర్మన్ అలవాల రమేష్ రెడ్డి మండల పార్టీ ప్రధాన కార్యదర్శి వనపర్ల డేవిడ్ రాజు మండల పార్టీ ఉపాధ్యక్షుడు భారోతు పిక్ల నాయక్ వివిధ గ్రామాలకు చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

చంద్రశేఖర రావు మృతి బాధాకరం

విశాలాంధ్ర - ఘంటసాల: అయినపూడి చంద్రశేఖర రావు(88) మరణం ఎంతో బాధాకరమని జెడ్పీ మాజీ ఉపాధ్యక్షులు గొరిపాటి వెంకట్ రామకృష్ణ విచారం వ్యక్తం చేశారు. ఆయన మాట్లాడుతూ చంద్రశేఖర రావు ఆచార్య ఎన్జీ.జి.రంగా, కిసాన్ గొర్రెపాటి వెంకటసుబ్బయ్య నాయకత్వంలో స్వతంత్ర పార్టీలో చురుకై నాయకుడిగా మెలిగారన్నారు. 1967 ఏప్రిల్ 21న 'మధురగాయకుడు ఘంటసాల వెంకటేశ్వరరావు ఘంటసాల గ్రామంలో కచేరి నిర్వహణలో ప్రధాన పాత్ర పోషించారన్నారు . అలాగే సత్రం సెంటర్ లో బుద్ధ విగ్రహం ఏర్పాటు తదితర సామజిక కార్యక్రమాలు చురుగ్గా పాల్గొనేవారు అన్నారు. ఆయన పార్థివ దేహానికి జెడ్పీ మాజీ ఉపాధ్యక్షులు గొర్రెపాటి రామకృష్ణ , ఘంటసాల ఉప సర్పంచ్ అయినపూడి భాను ప్రకాష్, గ్రామ ప్రముఖులు గ్రామస్తులు సందర్శించి ఘన నివాళులర్పించారు చంద్రశేఖర అంత్యక్రియలు రేపు ఉదయం జరగనున్నట్లు కుటుంబ సభ్యులు తెలియజేశారు.

వైఎస్సార్ పెన్షన్ కానుక

విశాలాంధ్ర- ఎ.కొండూరు: వైయస్ఆర్ పెన్షన్ కానుకను నూతన సంవత్సర శుభకాంక్షలతో ప్రతి అవ్వకు తాతకు కల్లుగీత కార్మికులకు చర్మకారులకు నూతన సంవత్సర బహుత్తర కానుకగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మాట తప్పకుండా టన్షన్ గా రూ 3 వేల రూపాయల పెన్షన్లు అందజేశారని ఎ కొండూరు మండల ఎంపీపీ కాలసాని నాగలక్ష్మి చెన్నారావు అన్నారు. మండలంలోని మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం జరిగిన పెన్షన్ల కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి గా జగన్మోహన్ రెడ్డి నిలచరని అన్న మాట ప్రకారం మూడు వేల రూపాయలు పెన్షన్లు అందించారని ఆమె అన్నారు వైఎస్ఆర్ పాలలను మరపంచే విధంగా జగనన్న తన పాలనను ముందుకు తీసుకు వెళుతున్నారని అన్నారు రానున్న రోజుల్లో మరల ఈ రాష్ట్ర ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్ అన్నను ప్రతి ఒక్కరూ తమ ఓటుతో ఆశీర్వదించాలని ఈ సందర్భంగా ఆమె తెలియజేశారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు జడ్పిటిసి భూక్య గనియ వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు మోర్ల సాంబశివరావు గుర్రాల వెంకట్రావు డి సతీష్ తెల్లూరి సురేష్ వజ్రాల బ్రహ్మానంద రెడ్డి కోట పుల్లారావు కుక్కల వైకుంఠ రావు వివిధ గ్రామాలకు చెందిన సర్పంచులు ఎంపీటీసీలు పాల్గొన్నారు

రా కదిలిరా..సభకు తరలిన టీడీపీ నాయకులు

విశాలాంధ్ర-సీఎస్‌పురం : టీడీపీ జాతీయపార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రా కదిలి రా పేరుతో 25 పార్లమెంట్ నియోజకవర్గాల్లో జరిగే సభల్లో ముందుగా కనిగిరి సభకు మండలంలోని టీడీపీ నాయకులు శుక్రవారం భారీగా తరలివెళ్లారు. మండలంలోని వివిధ గ్రామాల నుంచి తెలుగుదేశం పార్టీ నాయకులు, జనసేన పార్టీ నాయకులు భారీగా తరలివెళ్లారు. టీడీపీ మండల అధ్యక్షులు బొమ్మన బోయిన వెంగయ్య ఆధ్వర్యంలో తరలివెళ్లారు. తరలివెళ్లిన వారిలో ఒంగోలు పార్లమెంట్ యువత అధికార ప్రతినిధి షేక్ రజ్జబ్‌బాషా, టీడీపీ నాయకులు ఎస్‌సి మాల కొండయ్య, బొబ్బూరి రమేష్, మన్నేపల్లి శ్రీనివాసులు, సీఎస్‌పురం సర్పంచి శీలం పద్మావతి, ఉప సర్పంచి పాములపాటి నరసయ్య, గురవయ్య, పాలపర్తి నారాయణ రావు, షేక్ నాయబ్‌రసూల్, ఆర్‌కె వలి, బాలకేశవరెడ్డి, పునుగుపాటి రవికుమార్, మాజీ ఎంపీపీ అల్లూరయ్య, దౌలత్ బాషా, చావా సుబ్బయ్య, మాజీ సర్పంచి వెంకటరామరాజు ఉన్నారు.

అంగన్వాడీల సమ్మెకు కార్మిక సంఘాల మద్దతు

విశాలాంధ్ర - జగ్గయ్యపేట: అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఏపీ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ (సిఐటియు) యూనియన్ ఆధ్వర్యంలో 25 వరోజు రోజు శుక్రవారం పట్టణంలోని తహసిల్దార్ కార్యాలయం వద్ద అంగన్వాడిలు సమ్మె నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీలు తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా అంగన్వాడీలు చేస్తున్న సమ్మెకు పలు ఎ ఐ టి యు సి కార్మిక సంఘాల నాయకులు,మున్సిపల్ వర్కర్లు మద్దతు పలికారు. ఈ సందర్భంగా ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అంగవాడీల సమస్యలు పరిష్కరించడంలో తీవ్రంగా జాప్యం చేస్తున్నాయని, వేతనాలు పెంచాలని సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యూటీ అములు చేయాలని, ఇతర సమస్యలపై అనేక మార్లు ప్రభుత్వానికి, అధికారులకు విజ్ఞప్తులు వేశామని అయినప్పటికీ ప్రభుత్వం స్పందించకపోవడంతో నిర్వధిక సమ్మె చేస్తు న్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జగ్గయ్యపేట నియోజకవర్గ కార్యదర్శి ఆంబోజి శివాజి, ఎఐటియుసి జగ్గయ్యపేట నియోజకవర్గ కార్యదర్శి పోతుపాక వెంకటేశ్వర్లు, జగ్గయ్యపేట మండల బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు నీలకంఠ శివప్రసాద్ కార్యదర్శి వేముల శ్రీను ఉపాధ్యక్షులు కర్ల జోజి చిట్యాల మల్లయ్య వీర్ల శ్రీనివాసరావు బత్తుల వెంకటేశ్వర్లు చిక్కుడు నాగేశ్వరరావు చిల్లకల్లు బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు వావిళ్ళ యాదగిరి కార్పెంటర్ వర్కర్స్ యూనియన్ చింతల శ్రీనివాసరావు అన్ని కార్మిక సంఘాల నాయకులు పాల్గొని మద్దతు తెలియజేశారు. ప్రజా సంఘాల నాయకులు కోటా కృష్ణ, రావెళ్ల శేషు, మున్సిపల్ వర్కర్లు ఎలకమ్మ, మార్తమ్మ, సమాధానం, అంగన్వాడి యూనియన్ నాయకులు మధుకుమారి, అంజమ్మ విశాలాక్షి, సువర్చల,రత్నకుమారి,లక్ష్మీమేరి, లీల జానమ్మ, ఉమారాణి ఖాజాబి, హసీనా పాల్గొన్నారు.

జగనన్న సురక్ష ఆరోగ్యానికి రక్ష: ఎంపీడీఓ

విశాలాంధ్ర - ఘంటసాల: జగనన్న సురక్ష ఆరోగ్యానికి రక్షా అని స్థానిక ఎంపీడీవో టీ అనూహ్య పేర్కొన్నారు. మండల పరిధిలోని ఎండుకుదురు గ్రామంలో శుక్రవారం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని సర్పంచ్ ముళ్ళపూడి పట్టాభి రామారావు అధ్యక్షతన నిర్వహించారు. ఎంపీడీవో మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా పూర్తిగా గ్రామాన్ని పూర్తిగా మ్యాప్ చేయబోతున్నామని... ప్రతి గ్రామంలోనూ, ప్రతి ఇంటినీ, జల్లెడ పట్టి, ఏ ఇంట్లో ఎలాంటి అనారోగ్య సమస్యలు ఉన్నా. ఆ ఇంటి దగ్గరే 7 రకాల పరీక్షలు అక్కడే చేసేటట్టుగా, వారిని గుర్తించి వారికి వైద్య సేవలు అందించేటట్టుగా చర్యలు తీసుకుంటున్నాం అని ఎంపీడీవో అనూహ్య పేర్కొన్నారు. ఈ స్థాయిలో రాష్ట్రంలో, దేశంలో ఇప్పటి వరకు ఎవ్వరూ, ఎప్పుడూ, ఎక్కడా ఇలాంటి కార్యక్రమాలు చేపట్టలేదని జగనన్న ప్రభుత్వం చేపడుతుందన్నారు. మనం ధైర్యంగా, సాహసోపేతంగా చేస్తున్నామంటే దీనికి కారణం క్షేత్రస్థాయిలో ఉన్న సిబ్బందే అన్నారు. గ్రామంలో ఆరోగ్య శిబిరాలను ఏర్పాటు చేసి, స్పెషలిస్టు డాక్టర్ల చేత వారికి చికిత్స అందిస్తున్నాం. ఆ తర్వాత వారికి తదుపరి పరీక్షలు అవసరమైతే అవి కూడా చేయించి, వారికి అవసరమైన చికిత్సలు చేయించి పేషెంట్‌కు నయం అయ్యే దాకా ఆ పేషెంట్‌ను చేయిపట్టి నడిపిస్తామని ఇవన్నీ ఆరోగ్య సురక్షా కార్యక్రమంలో భాగం అని అన్నారు. 128 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఎంపీటీసీ కుమార్ రాజా, తహసీల్దార్ బి రామా నాయక్, ఏవో శ్రీనివాస్ చంద్, పంచాయతీ కార్యదర్శి యార్లగడ్డ శివరాం ప్రసాద్, వైద్య సిబ్బంది, సచివాలయ సిబ్బంది, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

టీడీపీ మ్యానిఫెస్టో కరపత్రాల పంపిణీ

విశాలాంధ్ర - గుడ్లవల్లేరు: మండలంలోని అంగాలూరు గ్రామంలో బాబు ష్యూరిటీ భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమాన్ని శుక్రవారం గుడివాడ టిడిపి ఇంచార్జ్ వెనిగండ్ల రాము నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి తిరుగుతూ టిడిపి మ్యానిఫెస్టో కరపత్రాలను పంపిణీ చేసి సూపర్ సిక్స్ పథకాల గురించి ప్రజలకు వివరించారు.అలాగే ప్రజలతో మాట్లాడి వారి అవసరాలను,ప్రస్తుత ప్రభుత్వం పట్ల వారి అసంతృప్తి గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా వెనిగండ్ల రాము తెలుగుదేశం పార్టీ గతంలో చేసిన అభివృద్ధి గురించి మరియు రేపు టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక చెయ్యబోయే అభివృద్ధి కార్యక్రమాలు,ప్రవేశపెట్టబోయే పథకాల గురించి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు రావి వెంకటేశ్వరరావు, గుడివాడ నియోజకవర్గ జనసేన ఇంఛార్జ్ బూరగడ్డ శ్రీకాంత్,టీడీపీ మాజీ జెడ్పి వైస్ చైర్మన్ మరియు రాష్ట్ర కమిటీ సెక్రెటరీ శాయన పుష్పవతి, టీడీపీ, జనసేన ఇతర ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సప్తగిరి గ్రామీణ బ్యాంక్ నూతన శాఖ ప్రారంభం

విశాలాంధ్ర-కుత్తివెన్ను: సప్తగిరి గ్రామీణ బ్యాంక్ నూతన శాఖను కృత్తివెన్ను లో శుక్రవారం చైర్మన్ ఎఎస్ఎన్ ప్రసాద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలకు బ్యాంకింగ్ సేవలను అందుబాటులో తీసుకువచ్చే లక్ష్యంతో సప్తగిరి గ్రామీణ బ్యాంక్ పనిచేస్తుందని అన్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతంలోని రైతాంగానికి ఉపయోగపడే పథకాలను సప్తగిరి గ్రామీణ బ్యాంక్ అమలు చేస్తుందని తెలిపారు. వాణిజ్య బ్యాంకులకు దీటుగా సాంకేతిక నైపుణ్యాన్ని ఉపయోగించుకుని ప్రజలకు మెరుగైన సేవలు సప్తగిరి గ్రామీణ బ్యాంక్ అందిస్తుందన్నారు . చార్జీలు తక్కువ వసూలు చేస్తూ వేగవంతమైన సేవలను అందిస్తున్నట్లు తెలిపారు. మండలంలో గత 40 సంవత్సరాలుగా లక్ష్మీపురంలో తమ శాఖ ప్రజలకు సేవ చేస్తుందని తెలిపారు. ప్రజలు బ్యాంకింగ్ అవసరాలు తీర్చడమే లక్ష్యంగా తమ శాఖ పనిచేస్తుందని అన్నారు. తమ సిబ్బంది ఎల్లప్పుడూ ఖాతాదారులకు అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తారని వివరించారు. కృత్తివెన్ను లో నూతనంగా ఏర్పాటుచేసిన శాఖకు ప్రజలు తమ సహకార సహకారాలు అందించాలని కోరారు. సప్తగిరి గ్రామీణ బ్యాంక్ కృష్ణాజిల్లా తో పాటు చిత్తూరు జిల్లాలో ప్రజలకు సేవలు ఇస్తుంది. కృత్తివెన్ను 2004వ శాఖను నూతనంగా ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గుడివాడ రీజనల్ మేనేజర్ శివరాం ప్రసాద్, విజయవాడ రీజనల్ మేనేజర్ నాయుడు బ్రహ్మయ్య, మేనేజర్ కె వరుణ్ సాగర్, చంద్రశేఖర్, బ్యాంకు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పారిశుధ్యంలో లోపం ఉండకూడదు

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : భవాని దీక్ష విరమణ సమయంలో వచ్చే యాత్రికులకు ఎలాంటి ఇబ్బందులు, లోపాలు లేకుండా పారిశుధ్య నిర్వాహణ చేపట్టాలని, ఘాట్ల వద్ద నిరంతరం మెషన్లు వినియోగించి యాత్రికులు విడిచిపెట్టే బట్టలను త్వరగా శుభ్రపర్చాలని నగర పాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అన్నారు. భవాని దీక్ష విరమణ సందర్భంగా నగర పాలక సంస్థ ఏర్పాటు చేసిన ఏర్పాట్లను కమిషనర్ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవానీదీక్ష విరమణ సందర్భంగా వివిధ ప్రాంతాల నుండి నగరాన్ని వచ్చే యాత్రికులకు కల్పించిన వసతులను అధికారులు నిరంతరం పర్యవేక్షిసూ యాత్రికులకు ఏవిధమైన అసౌకర్యం కలుగుకుండా చూడాలన్నారు. భవాని దీక్ష విరుముడి సమయంలో యాత్రికులు వదిలే వస్త్రాలను ఘాట్ వద్ద నిరంతరంగా కన్వేయర్ బెల్ట్ ద్వార తొలిగించేందుకు ఎక్కువగా మెషిన్లు వాడి పరిశుభ్రతను పాటించాలని చీఫ్ ఇంజనీర్ ఎం.ప్రభాకర్‌రావుని ఆదేశించారు. పుష్కర ఘాట్, సీతమ్మ వారి పాదాలు ప్రాంతాల్లో ఘాట్ వద్ద యాత్రకులు స్నానమాచరించేందుకు అన్ని సదుపాయాలు అందుబాటులో ఉండాలని, కేశఖండనశాల వద్ద పరిసరాలన్నీ ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉండేలా చూడాలని సంబందిత అధికారులను ఆదేశించారు. భక్తుల క్యూలైన్ల వద్ద ప్రజలకు ఇబ్బందులు కలగకుండా పారిశుధ్యం నిర్వహించాలని శానిటరీ ఇనస్పెక్టర్లు, స్పెషల్ ఆఫీసర్లును ఆదేశించారు. నిరంతరం పరిశుభ్రంగా ఉండేందుకు 24 గంటలు మూడు షిప్టుల్లో పారిశుధ్య నిర్వహణ నిర్వహించటంతో పాటు త్రాగునీరు నిరంతరం అందుబాటులో ఉండాలని ఆదేశించారు. యాత్రికులకు అందుబాటులో ఉంచిన తాత్కాలిక మరుగుదొడ్లు ఎల్లవేళలా పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. ఈ పర్యటనలో చీఫ్ మెడికల్ ఆఫీసర్ పీ. రత్నావళి, హెల్త్ ఆఫీసర్-3 ఇక్బాల్ హుస్సేన్, శానిటరీ ఇనస్పెక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

క్రీస్తు మార్గం అనుసరణీయం

విశాలాంధ్ర - బల్లికురవ : ప్రపంచ మానవాళికి క్రీస్తు మార్గం అనుసరణీయం అని అద్దంకి నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ పానెం హనిమిరెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని కూకట్ల పల్లి గ్రామ పంచా యతీ పరిధిలోని సంఘం నందు ప్రార్థనా మందిర ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. హానిమిరెడ్డి మాట్లాడుతూ బైబిల్, భగవద్గీత, కురాన్ లాంటి పవిత్ర గ్రంథాల సారాంశం ఒక్కటేనని, ప్రజలంతా శాంతి మార్గంలో పయ నిస్తూ అహింసను విడనాడిన రోజున క్రీస్తు బోధనలకు సార్థకత చేకూరు తుందన్నారు. మానవజాతి ఒకటే కులం అని,ప్రజలంతా సోదర భావంతో మమేకమైన రోజున ప్రపంచ శాంతి సాధ్యమవు తుందన్నారు. వైస్ ఎంపీపీ ఇప్పల వెంకటసుబ్బారెడ్డి సర్పంచులు ఎంపీటీసీలు నాయకులు పాల్గొన్నారు.

పేదరిక నిర్మూలనకు జగన్ కృషి

విశాలాంధ్ర-పెడన : నిరుపేదలు ఆర్థికంగా ఎదగడానికి, పేదరిక నిర్మూలనకు కృషి చేస్తున్న మనసున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి అండగా నిలవాలని రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి జోగి.రమేష్ లబ్ధిదారులకు సూచించారు. వైయస్సార్ పింఛన్ కానుక పథకం కింద జనవరి 1 నుండి పింఛన్లు నెలకు 3000 రూపాయలు పెంచిన సందర్భంగా శుక్రవారం పెడన మార్కెట్ యార్డ్ ఆవరణలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో మంత్రి పాల్గొని పట్టణ పరిధిలోని లబ్ధిదారులకు, కొత్తగా పింఛన్ మంజూరైన లబ్ధిదారులకు మంజూరు పత్రాలతో పాటు పెంపు చేసిన మూడు వేల పింఛన్ నగదు సీఎం లేఖ అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పట్టణ పరిధిలో కొత్తగా పింఛన్ మంజూరైన 43 మందితో కలిపి మొత్తం 45 76 మంది లబ్ధిదారులకు నెలకు 3000 చొప్పున 1,37,60,000/- అందిస్తున్నట్లు మంత్రి తెలిపారు. చేనేత కార్మికులకు పింఛన్లతో పాటు ఒక్కో కుటుంబానికి 5 విడతల మగ్గం డబ్బులు 1.20 లక్షలు అందించామన్నారు. అవ్వ తాతల ఆరోగ్యంగా ఉండాలని ఇంటి వద్దనే ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తూ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆరోగ్యశ్రీ కింద ఉచిత వైద్యం 25 లక్షలకు పెంపు చేయడంతో పాటు అనారోగ్యంతో మంచం మీద ఉన్న రోగులకు మందులు పోస్ట్ ద్వారా కూడా పంపుతున్నట్లు మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో పెడన మున్సిపల్ చైర్ పర్సన్ కటకం నాగకుమారి, వైస్ చైర్ పర్సన్లు మహమ్మద్ కాజా, బైల పాటి.జ్యోతి , సీనియర్ కౌన్సిలర్ కటకం ప్రసాద్, ఇన్చార్జ్ కమిషనర్ ఏసుబాబు, తహసిల్దార్ పీ మధుసూదనరావు,స్థానిక నాయకులు, వివిధ వార్డుల కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు

ప్రతి ఒక్కరూ మొక్కలను పెంచాలి

విశాలాంధ్ర- విజయ వాడ: ఆంధ్రా నర్సరీ ఫార్మర్స్ అసోసియేషన్, రోజ్ సొసైటీ సంయుక్తంగా ఏర్పాటుచేసిన గులాబీ ప్రదర్శన ఆకట్టుకుంటుంది. శుక్రవారం ఆంధ్రా నర్సరీ ఫార్మర్స్అ సోసియేషన్ ఆధ్వర్యంలో మొక్కలపై అవగాహన కార్యక్రమం జరిగింది. . ఆంధ్రా నర్సరీ ఫార్మర్స్ అసోసియేషన్ అధ్యక్షులు దండా వీరాంజనేయులు, ఉపాధ్యక్షులు సంజీవరెడ్డి మాట్లాడుతూ ప్రజలకు మొక్కలపై అవగాహన కల్పించడంతో పాటు, మొక్కలను ఏవిధంగా పెంచాలో తెలియచేడమే ప్రధాన ఉద్దేశంగా నర్సరీ ఫార్మర్స్ అసోసియేషన్ కృషి చేస్తుందన్నారు. అలాగే విజయవాడ నగరంలో ఏర్పాటుచేసిన గులాబి మొక్కల ప్రదర్శనతో పాటు, హార్టి కల్చరల్ షోలో తమ పూర్తి సహకారం ఉంటుందని తెలిపారు. గులాబీ మొక్కలతో పాటు అందమైన వివిధ రకాలైన మొక్కలను ఈ ప్రదర్శనలో ఉంచినట్లు తెలిపారు. అలాగే ఇక్కడ ప్రదర్శన జరిగే రోజులలో ప్రదర్శనలోని ఆంధ్రా నర్సరీ ఫార్మర్స్ స్టాల్ వద్ద 'క్యూ అర్ కోడ్ను స్కాన్ చేయాల్సి ఉంటుందన్నారు. దీని ద్వారా ప్రతి గంట గంటకు లక్కీ డ్రా నిర్వహించి విజేతలైన వారికి బహుమతులనే అందచేయనున్నట్లు తెలిపారు. అలాగే ప్రదర్శనకు హాజరైన ప్రతి ఒక్కరికీ మొక్కలను పంపిణీ చేస్తున్నామని తెలిపారు. శుక్రవారం నిర్వహించిన ఆంధ్రా నర్సరీ ఫార్మర్స్ లక్కీ డ్రాలో ఎం.శ్రేష్ట, డి.ప్రీతిక. వాణ విజేతలుగా నిలిచారని తెలిపారు. రోజ్ సొసైటీ అధ్యక్షులు మలినేని నారాయణ ప్రసాద్ శుక్రవారం డ్రా తీసి విజేతలను ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రా నర్సరీ అసోసియేషన్ ఎక్జిక్యూటివ్ డైరెక్టర్ కె. కిరణ్ కుమార్, అసోసియేషన్ ఉపాధ్యక్షులు కె.వి. సత్యనారాయణ, సెక్రటరీ శ్రీనివాసరావు, ట్రెజరర్ కిషోర్ కుమార్. కిరణ్ కుమార్. లోవరాజు తదితరులుపాల్గొన్నారు.

ప్రార్థించే పెదవులు కన్నా సాయం చేసే చేతులు మిన్న

విశాలాంధ్ర - కర్లపాలెం : ప్రార్థించే పెదవుల కన్నా సాయం చేసే చేతులు మిన్న అనే సూక్తి ఆదరంగా ఇతరులకు సేవ చేయటం శుభపరిణామం అని టీడీపీ ఇంచార్జీ వేగేశన నరేంద్రవర్మ తెలిపారు. కర్లపాలెం పంచాయితీ ఎంవీరాజుపాలెం గ్రామంలోని షాదీఖానాలో అహ్మద్ పఠాన్ ఆధ్వర్య లో అబ్దుల్ కలాం ఫౌండేషన్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో వేగేశన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. నరేంద్ర వర్మ మాట్లాడుతూ అబ్దుల్ కలాం ఫౌండేషన్ ద్వారా సభ్యులు పేదలకు సహాయం చేయటం ఎంతో గొప్ప విషయం అన్నారు. సేవలు మరింతగా ముందుకు వెళ్లి పేదలకు సహాయం చేయాలన్నారు. వేగేశన ఫౌండేషన్ ద్వారా తన వంతుగా 5 సంవత్సరాలు ప్రతి నెల రూ . 2వేలు ఇస్తానన్నారు. అబ్దుల్ కలాం ఫౌండేషన్ దాతలు ఇంకా ముందుకు వచ్చి మరింత మందికి సేవ చేయాలన్నారు.

అనంతరం పేదలకు దుప్పట్లను పంపిణీ చేశారు. జడ్పీటీసీ పిట్ల వేణుగోపాల్ రెడ్డి, తెలుగుదేశం పార్టీ నాయకులు మండల గ్రామ పార్టీ అధ్యక్షులు వై భూపతిరావు, ఉప సర్పంచ్ పఠాన్ అహ్మద్ బాష, షేక్ బాజి, దాస్, కాలేషా, గౌస్, హబీబ్ పాల్గొన్నారు.

నిత్యవసర వస్తువులు నూతన వస్త్రాలు పంపిణీ

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : ఆపదలో ఉన్న వారికి పేదలకు సేవ చేయటమే ప్రచేస్ సేవా సంస్థ లక్ష్యమని సేవా సంస్థ జిల్లా కోఆర్డినేటర్ ఏ.సందీప్ తెలిపారు. బాపట్ల మండలం అడవి పంచాయతీ పరిధిలోని కృపానగర్ ఆధ్వర్యంలో పేదలు, వితంతువులు, వృద్ధులకు 50 మందికి నిత్యవసర వస్తువులు నూతన వస్త్రాలు పంపిణీ చేశారు. అదేవిధంగా బాపట్ల పట్టణంలోని ఒకటో వార్డు బేతనీ కాలనీలో పేదలకి నిత్యఅవసర వస్తువులు, బియ్యం పంపిణీ చేశారు. ప్రచేస్ సంస్థ డైరెక్టర్ వేశపోగు నాగేశ్వరరావు, సంస్థ సభ్యులు జ్యోతి, హెబ్సిబా పాల్గొన్నారు.

ఘనంగా "పేటతుల్లి" ఉత్సవం

విశాలాంధ్ర-వీరులపాడు: "పేటతుల్లి ఆడుదాం రా మణికంఠ" అంటూ జుజ్జూరు గ్రామ అయ్యప్ప భక్తులు డివీయస్ కుమార్ స్వామి ఆద్వర్యంలో పేటతుల్లి ఉత్సవాన్ని శుక్రవారం నిర్వహించారు.వీరులపాడు మండలం జుజ్జూరు గ్రామ వీధుల్లో అయ్యప్ప మాలధారులు నృత్యాలు చేసుకుంటూ అయ్యప్ప స్మరణతో అయ్యప్ప విగ్రహాన్ని ఊరేగించారు. జుజ్జూరు గ్రామంలో ప్రతి సంవత్సరం "పేటతుల్లి" ఉత్సవాన్ని భక్తి శ్రద్ధలతో నిర్వహిస్తారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప మాలధారులు రంగులు చల్లుకుంటూ అయ్యప్ప భజనతో గ్రామంలో తిరగాడుతారు.

చెరకు కోతలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు

విశాలాంధ్ర -పమిడిముక్కల: ప్రస్తుతం చెరకు హార్వెస్టింగ్ స్టేజిలో ఉన్నప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి డిఆర్సీ డి.డి.ఎ.జ్యోతి రమణి తెలిపారు. శుక్రవారం తాడంకి గ్రామంలో రైతు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉయ్యూరు చెరకు పరిశీలన సీనియర్ శాస్త్రవేత్త సుధారాణి మాట్లాడుతూ చెరకు పంట కోత అనంతరం ఇరవైనాలుగు గంటల్లో కర్మాగారానికి పంపాలని అప్పుడే దిగుబడి వస్తుందని తెలిపారు.మినుము,తదితర అపరాలు పంట కి కావలసిన సస్యరక్షణ చర్యలు గురించి రైతులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఎ.డి.శ్రీనివాస్ వ్యవసాయాధికారి ఎస్.గణేష్ రెడ్డి వ్యవసాయ సహాయకులు జి.కావ్యరెడ్డి పలువురు రైతులు పాల్గొన్నారు.

అమ్మవారికి సారె సమర్పించిన జన సైనికులు

విశాలాంధ్ర-పెడన : కోరికలు తీర్చే కొంగు బంగారు తల్లి పైడమ్మ తల్లి అని పెడన నియోజకవర్గ జనసేన పార్టీ నాయకుడు ఎస్ వి బాబు అన్నారు. పైడమ్మ జాతర మహోత్సవాల్లో భాగంగా ఆ పార్టీ నాయకులు ఎస్ వి బాబు బత్తిన హరిరామ్ ఆధ్వర్యంలో శుక్రవారం ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి మొక్కుబడులు తీర్చుకున్నారు.జనసేన పార్టీ తరఫున అమ్మవారికి సారే మరియు ప్రసాదాలు సమర్పించారు. ఆలయ అధికారులు జనసేన పార్టీ నాయకులకు ఘన స్వాగతం పలికి ఆలయ మర్యాదలతో సత్కరించారు.ఈ సందర్భంగా ఎస్వి బాబు మాట్లాడుతూ ప్రతి ఒక్కరిపై అమ్మవారు ఆశీస్సులు మెండుగా ఉండాలని,2024 ఎన్నికల్లోజనసేన పార్టీ అక్కడ విజయం చేకూర్చాలని,పెడన నియోజవర్గ ఎమ్మెల్యే సీటుజనసేన పార్టీకి రావాలని,గెలుపు దిశగా నడిపించే శక్తి ఇవ్వాలనిఅమ్మవారిని భక్తితో పూజించడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలోజనసేన పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధికీర్తన,వీర మహిళ కోఆర్డినేటర్రావి సౌజన్య, 12వ వార్డు కౌన్సిలర్ మట్టా. శివ పావని, కార్పొరేటర్ పినిశెట్టి చాయా దేవి, చింతల లక్ష్మి కుమారి, పుప్పాల సుమలత, జనసేన పార్టీ సీనియర్ నాయకులుసింగలూరి శాంతి ప్రసాద్,కొరియర్ శ్రీనివాస్, కనపర్తి వెంకన్న, కూ నప రెడ్డి రంగయ్య నాయుడు, పత్తిపాటి జయకృష్ణ(జె కె), నందకిషోర్, గౌరిశెట్టి నాగరాజు, గరికపాటి ప్రసాద్, తోట సాయి, గడ్డం రాము, మరియు జన సైనికులు తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన పైడమ్మ అమ్మవారి జాతర

విశాలాంధ్ర-పెడన : పట్టణంలో అంగరంగ వైభవంగా జరుగుచున్న పైడమ్మ తల్లి జాతర మహోత్సవాలు శుక్రవారంతో ముగిశాయి. మహిమాన్వితురాలైనా అమ్మవారిని దర్శించుకునేందుకు వివిధ ప్రాంతాల నుండి తరలివచ్చిన భక్తులతో ఉత్సవ ప్రాంగణం కిక్కిరిసిపోయింది.మొక్కు బడులు ఉన్న భక్తులు అమ్మవారికి సిడిబండ్లను కట్టి అంగరంగ వైభవంగా ఊరేగిస్తూ డప్పు వాయిద్యాలు, మేళ తాళాలు, వీరంగ విన్యాసాలు, సరైన పాటలతో సందడి సందడిగా సాగిన సిడిబండ్ల ఊరేగింపులు చూపరులను విశేషంగా ఆకట్టుకున్నాయి. పైడమ్మ అమ్మవారి ఆసాది లు దాసు. లీలా ప్రకాష్, దాసు. శ్యాం ఆలయ అధికారులు అమ్మవారిని దర్శించుకునేందుకు వచ్చిన భక్తులతో ప్రత్యేక పూజలు చేయించారు. ట్రస్ట్ బోర్డు సభ్యులు భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.పి హెచ్ సి ఆధ్వర్యంలో ఉత్సవ ప్రాంగణంలో భక్తులకు ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసి ప్రత్యేక వైద్య సేవలు అందించారు. కాగా సీఐ అభిబ్ బాషా పర్యవేక్షణలో ఎస్సై రవిచంద్ర కుమార్ ఆధ్వర్యంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గట్టి పోలీస్ బందో బస్తు ఏర్పాటు చేయటంతో జాతర మహోత్సవాలు ప్రశాంతంగా ముగిశాయి.

తిరుపతమ్మను దర్శించుకున్న ఎమ్మెల్యే

విశాలాంధ్ర - పెనుగంచిప్రోలు : పెనుగంచిప్రోలులో వేంచేసి వున్న శ్రీ తిరుపతమ్మ అమ్మవారి ని శుక్రవారం తెలంగాణ రాష్ట్రం సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గ శాసనసభ్యులు నలమాధ. పద్మావతి శ్రీ తిరుపతమ్మ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.వారికి ఆలయ చైర్మన్ జంగాల శ్రీనివాస్ ఆలయ మర్యాదలతో ఘనంగా స్వాగతం పలికి అర్చకులు వేద పండితులచే వేద ఆశీర్వచనం చేసి తీర్ధ ప్రసాదాలు అందజేశారు.

మాదిగలకు సమాన అవకాశాలు ఇవ్వాలి

విశాలాంధ్ర,విజయ వాడ (గాంధీనగర్) : రాష్ట్రంలో రానున్న ఎన్నికల్లో అన్ని రాజకీయ పక్షాలు మాదిగలకు వాటి ఉపకులాలకు జనాభా దామాషా ప్రకారం పార్లమెంట్ అసెంబ్లీ,స్థానాలు కేటాయించాలని అలా కాకుండా తమను చిన్నచూపు చూస్తే తగిన విధంగా బుద్ధి చేపుతామని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపకులు ఉసురుపాటి బ్రహ్మయ్య మాదిగ హెచ్చరించారు.శుక్రవారం గాంధీనగర్‌లోని ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మాదిగల చిరకాల కోరిక అయిన వర్గీకరణ చేయటం,రానున్న ఎన్నికల్లో మాదిగలకు చట్టసభలో రాజకీయ సమన్యాయం చేయాలన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో మాదిగలకు తగిన ప్రాధాన్యత ఉన్నా విభజన అనంతరం ఏఇలో మాదిగలు తక్కువగా ఉన్నారని కొంతమంది స్వార్థరులు చేసివిష ప్రారం నమ్మి అన్ని రాజకీయ పక్షాలు అంటరానివారిగా చుస్తూన్నారన్నారు.అటువంటి అపోహలను విడనాడాలని రాష్ట్రంలో 39 ఎస్సీ రిజర్వుడు ఎమ్మెల్యే స్థానాలు,4 ఎంపి స్థానాలు ఉన్నాయని మాదిగ,మాలలకు సమానంగా కల్పించాలన్నారు. అలాకాకుండా ఒకవర్గం వారికే ఎక్కువ స్థానాలు కేటాయిస్తే మాదిగ,మాదిగ ఉపకులాల ప్రజలు చూస్తు ఏరుకోరని వారికి రాజకీయంగా ఓటు అనే ఆయుధం ద్వారా బుద్ధి చ్పేటానికి సిద్ధంగా ఉన్నారన్నారు.బి.జె.పి. అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే ఎస్సీ వర్గీకరణ బిల్లు పార్లమెంటులో పెడతామని బిజెపి నాయకులు చెప్పి 10 ఏళ్ళు గడుస్తున్నా ఎందుకు చట్టం చేయలేదని నిలదీశారు.గతంలో ఏ కమిటి లేకుండానే ఈ.బి.సి లకు పార్లమెంటులో చట్టం చేసిన మోడీ ఈ ఎన్నికల్లో మహిళా బిల్లుకు చట్టం చేసిన మోడి వర్గీకరణపై ఇప్పటికే అనేక కమీషన్లు వేసిన నివేదికలు ఉన్నాయని వాటి ఆధారంగా బిల్లు పెట్టి చట్టం చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో కాస్త్ర కో-కన్వీనర్ మాణికొండ శ్రీధర్ మాదిగ, వైఎస్.రాజు,పరస రామయ్య,కోటా సుబ్బు,పొన్నికంటి రమేష్,లంకా బుజ్జి,ఎమ్.ఎలిషా మాదిగ,తదితరులు పాల్గొన్నారు.